కలం నిఘా
తెలుగు దినపత్రిక
WWW.KALAMNIGHA.COM
హైదరాబాద్ బుధవారం 11 డిసెంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 252, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## ఎస్ఎం కృష్ణ కన్నుమూత



మూడు రోజులు సంతాప దినంగా ప్రకటించిన కర్ణాటక ప్రభుత్వం

సంతాపం తెలిపిన ప్రధాని మోదీ, ప్రముఖులు

2

## రాజ్యసభ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం



2

# మసక బారిన... మంచు ప్రతిష్ట

### గేట్లు దూసుకుని లోనికి వెళ్ళిన మనోజ్, చిరిగిన చొక్కాతో బయటికి

- మీడియాపై నటుడు మోహన్ బాబు బూతుల పర్వం
- మీడియా మైకులతో విలేకరులను కొట్టిన వైనం
- మోహన్ బాబు మనోజ్‌ల గన్ లైసెన్సు తాత్కాలిక రద్దు?
- తన తండ్రితో ప్రాణహాని ఉందని డీజీపీకి ఫిర్యాదు చేసిన మనోజ్ దంపతులు
- పహడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో మనోజ్‌పై కేసు నమోదు
- మోహన్‌బాబు నివాసానికి ఏసీపీ లక్ష్మీకాంత్‌రెడ్డి, సీఐ గురువారెడ్డి
- మంచు కుటుంబంలో తారా స్థాయికి చేరిన వివాదాలు



**పెద్దమనుషుల సమక్షంలో జరిగిన మోహన్‌బాబు, విష్ణు, మనోజ్ మధ్య చర్చలు విఫలం**

హైదరాబాద్ డిసెంబర్ 10 (నిఘా న్యూస్) మంచు ఫ్యామిలీలో ఉద్రిక్తతలు మరింత వేడెక్కాయి. ఉదయం నుంచి మంచు మోహన్ బాబు, ఆయన చిన్న కుమారుడు మంచు మనోజ్ మధ్య జరిగిన చర్చలు ఎలాంటి ఫలితాన్ని ఇవ్వలేదు. దీంతో సాయంత్రం భార్యతో కలిసి అడిషనల్ డీజీపీని కలిసిన మనోజ్ కాసేపటి క్రితం తిరిగి జల్‌పల్లి చేరుకున్నాడు. లోనికి వెళ్లిన మంచు మనోజ్‌పై దాడి జరిగినట్లు తెలుస్తోంది. చిరిగిన చొక్కాతో మంచు మనోజ్ బయటకు రావడం కనిపించింది. ముందుగా మనోజ్ దంపతులను అక్కడున్న భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. గేట్లు తీయాలంటూ సెక్యూరిటీ సిబ్బందిపై మనోజ్ మండిపడ్డారు. తమ కుమార్తె లోపల ఉందని లోనికి వెళ్లాలని వారిపై ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఎంత సేపటికి గేట్లు తీయకపోవడంతో నెట్టుకొని లోపలికి వెళ్లాడు. కాసేపటి తరువాత మంచు మనోజ్ చిరిగిన చొక్కాతో బయటకు ..మిగతా 2లో



# తలుపులు మూసి విభజన చేశారు

### ఏపీకి జరిగిన అన్యాయంపై పదేళ్లుగా పోరాటం

**ఎన్డీఏలో కీలకంగా ఉన్నందున పవన్ ఆ బాధ్యత తీసుకోవాలి**

**రాష్ట్రం నుంచి కూడా అఫిడవిట్ దాఖలు చేయాలి**

**పవన్ కళ్యాణ్‌కు ఉండవల్లి లేఖ**

అమరావతి డిసెంబర్10 (నిఘా న్యూస్) ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు రాజమండ్రి మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ బహిరంగ లేఖ రాశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనను పార్లమెంట్‌లో తలుపులు మూసేసి చేశారన్న ఉండవల్లి అరుణ్ కుమార్.. ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై తాను పదేళ్లుగా పోరాడుతూనే ఉన్నానని చెప్పారు. ఈ విషయమై సుప్రీంకోర్టులో తాను పిటిషన్ వేస్తే, కేంద్రం ఇన్నేళ్లయినా కౌంటర్ దాఖలు చేయలేదని చెప్పారు. అలాగే ఎన్డీఏ ప్రభుత్వంలో కీలకంగా ఉన్నందున పవన్ కళ్యాణ్ ఆ బాధ్యత తీసుకోవాలని.. రాష్ట్రం నుంచి కూడా అఫిడవిట్ దాఖలు చేయాలని ఉండవల్లి సూచించారు. ఈ విషయంలో తాను సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్ పదేళ్లుగా నడుస్తూనే ఉందన్నారు. దీనిపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకూ కనీసం కౌంటర్ దాఖలు ..మిగతా 2లో

# సతీసమేతంగా ఢిల్లీ చేరుకున్న రేవంత్

### ఈసారైనా మంత్రివర్గం విస్తరణ జరిగేనా..!



2

టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపా దాస్‌మున్షీ కూడా ఢిల్లీలో అందుబాటులో ఉండన్నట్టు సమాచారం





# ప్రజావాణితో ప్రజలకు చేరువైనాం

### ఏడాది పూర్తి అయిన సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి సమీక్ష

హైదరాబాద్ డిసెంబర్ 10 (నిఘా న్యూస్) ప్రజావాణి కార్యక్రమాన్ని భవిష్యత్తులో మరింత మెరుగుపరుస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు చేసిన ఏడాది పూర్తయిన సందర్భంగా లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. వారి నుంచి పలు సూచనలు స్వీకరించారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం 70 ఏళ్లు వెనక్కి పోయిందని, భట్టి విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని భట్టి వివరించారు. అధికారంలో వచ్చిన వెంటనే ప్రజావాణి ఏర్పాటు చేశామని, నిరంతర పర్యవేక్షణతో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతుందని భట్టి అన్నారు. అదిలాబాద్‌లో పోడు భూముల పట్టాలకు పరిష్కారం తమ ప్రభుత్వం చూపిందన్నారు. అటవీ ప్రాంతాల్లో నివసించే వారికి సోలార్ పవర్ ఇస్తాం అని భట్టి పేర్కొన్నారు. ప్రజల కోసం నిరంతరం తమ ప్రభుత్వం పని చేస్తుందని హామీ ఇచ్చారు. ప్రజా వాణి మొదల్కె నేటికీ ఏడాది పూర్తయింది. ఏడాది కాలంలో అనేక సమస్యలకు పరిష్కారం చూపిన ప్రజావాణి. ఎన్నో సంవత్సరాలుగా పెండిరగ్లో సమస్యలకు పరిష్కారం చూపింది. ఏ శాఖలో సమస్య ఉన్న ప్రజావాణి పరిష్కారం చూపుతుందన్నారు. ఆరోగ్య సమస్యలకు కూడా ప్రజా వాణి ద్వారా సంబధిత హాస్పటల్‌కి పంపి చికిత్స చేసుకోవచ్చన్నారు. స్కాలర్షిప్ సమస్యలను ప్రజావాణి తీర్చిందని భట్టి తెలిపారు. గల్ఫ్ కార్మిక బాధితులకు ప్రజావాణి ద్వారా సహాయం అందిందన్నారు.

# అమరావతి నిర్మాణ పనులకు... 11467 కోట్లు విడుదల

### అమరావతి నిర్మాణ పనులకు సీఆర్‌డీఏ తొలి ఆమోదం



అమరావతి డిసెంబర్ 10 (నిఘా న్యూస్) కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమరావతి కొత్త ఊపరి పోసుకుంది. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత అమరావతి సహా పోలవరంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది ప్రభుత్వం. ఈ క్రమంలో అమరావతిలో నిర్మాణాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్న ప్రభుత్వం, నిధులు సమకూర్చుడంపై ఫోకస్ పెట్టింది. నిర్మాణాలకు సంబంధించి తాజాగా ముందుడుగు పడిరది. సీఆర్‌డీఏ ఆమోదించిన 20 సివిల్ పనులను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పనులకు 11 వేల 467 కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని స్పష్టం చేసింది. ప్రపంచ బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్ సంయుక్తంగా ఇవ్వనున్న రుణంతో ఈ పనులు చేపట్టేలా కార్యాచరణ సిద్ధమౌతుంది. ప్రభుత్వం ఆమోదించిన పనుల్లో గెజిటెడ్, నాన్ గెజిటెడ్ అధికారులు, ఉద్యోగుల నివాస అపార్ట్‌మెంట్లు, ఐఏఎస్ అధికారులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ..మిగతా 2లో

# ఈనెల 17 నుండి తెలంగాణలో రాష్ట్రపతి బస

### ఐదు రోజుల పాటు ఉండనున్న ముర్ము



హైదరాబాద్,డిసెంబర్ 10 (నిఘా న్యూస్) ఈ నెల 17 నుంచి తెలంగాణలో రాష్ట్రపతి పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. హైదరాబాద్ పర్యటనలో భాగంగా ఈ నెల 17 నుంచి 21 వరకు రాష్ట్రపతి హైదరాబాద్‌లో ఉంటారని సీఎస్ తెలిపారు. రాష్ట్రపతి పర్యటనను సంతృప్తికరంగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. తగిన రీతిలో విస్తృత ఏర్పాట్లు చేయాలని అధికారులను శాంతికుమారి ఆదేశించారు. పాములు పట్టేవారిని ..మిగతా 2లో



## రాజకీయ పార్టీలే ... నా వద్దకు వచ్చి పదవులు ఇస్తున్నాయి

### నేను పార్టీలు మారడం లేదు

రాజ్యసభకు బీజేపీ అభ్యర్థిగా ఆర్ కృష్ణయ్య నామినేషన్

2



## టెక్ యుద్ధాల్లో ఎవరూ విజేతలు ఉండరు

ట్రంప్ హెచ్చరికలకు చైనా దీటుగా సమాధానం

అమెరికా-చైనా మధ్య పన్నులు ఉండవు

తమ ప్రయోజనాలను రక్షించుకుంటామన్న జిన్‌పింగ్

2



# ఎస్ఎం కృష్ణ కన్నుమూత

బెంగళూరు డిసెంబర్10 (నిఘా న్యూస్) కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి ఎస్ఎం కృష్ణ (92) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం తెల్లవారు జామున బెంగళూరులోని సదాశివ నగర్‌లో తుదిశ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన స్వగ్రామం మద్దూరులోని సోమనహళ్లిలో బుధవారం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎస్ఎం కృష్ణ మృతి నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం మూడు రోజులు సంతాప దినాలుగా ప్రకటించింది. పూర్తి అధికారిక లాంఛనాలతో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఎస్ఎం కృష్ణ మృతి పట్ల ప్రధాని నరేంద్ర మోదీ సంతాపం తెలిపారు. 'కృష్ణ ఒక అద్భుమైన నేత. అన్ని వర్గాల ప్రజల నుంచి అభిమానాన్ని అందుకున్నారు. తన జీవితాంతం ఇతరుల కోసం పాటు పడ్డారు. కర్ణాటక సీఎంగా అందించిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయి. ప్రత్యేకంగా మౌలిక సదుపాయల కల్పనపై ఆయన ఎక్కువ దృష్టి సారించారు. ఎస్ఎం కృష్ణలో గొప్ప పాఠకుడు, ఆలోచనాపరుడు ఉన్నారని ఎక్స్ వేదికగా తెలిపారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు పలువురు నేతలు ఎస్ఎం కృష్ణ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మైసూర్‌లోని మహారాజా కళాశాలలో ఎస్ఎం కృష్ణ పట్టభద్రుడయ్యారు. బెంగళూరులోని ప్రభుత్వ న్యాయ కళాశాలలో చదివారు. ఆ తర్వాత కాంగ్రెస్‌లో గుర్తింపు పొందారాయన. 1971- 2014 వరకు, అతను వివిధ సమయాల్లో లోక్‌సభ, రాజ్యసభ సభ్యునిగా సేవలందించారు. డిసెంబర్ 1989 నుండి జనవరి 1993 వరకు కర్ణాటక అసెంబ్లీ స్పీకర్‌గా కూడా పని చేశారు. ఆ తర్వాత ఎస్ఎం కృష్ణ 1999- 2004 వరకు కర్ణాటక 16వ ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. ఆయన హయాంలో ఐటీ ఇండస్ట్రీలో అభివృద్ధిలోకి వచ్చింది. ఆ తర్వాత 2004-2008 వరకు మహారాష్ట్ర గవర్నర్‌గా, కేంద్ర విదేశాంగ మంత్రిగా పని చేసిన అనుభవం ఆయన సొంతం. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం రావడం, కర్ణాటకలో మారిన పరిస్థితుల నేపథ్యంలో 2017 మార్చిలో బీజేపీలో చేరారు. చివరిసారిగా 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీలో చేరినప్పుడు బహిరంగంగా ప్రచారం చేశారు. ఆ తర్వాత ఆయన క్రియాశీల రాజకీయాల నుంచి తప్పుకున్నారు. కర్ణాటక అభివృద్ధికి ఆయన చేసిన సేవలు అన్నీఇన్నీ కావు.



# తలుపులు మూసి విభజన చేశారు

మొదటి పేజీ తరువాయి...

చేయలేదన్నారు. అలాగే కేంద్రం నుంచి రాష్ట్రానికి రూ. 74542 కోట్లు బకాయిలు రావాలని ఫ్యాక్ట్ ఫైండిరగ్ కమిటీ తేల్చిన విషయాన్ని ప్రస్తావించారు. ఆ తర్వాత 2018లో అప్పటి సీఎం నారా చంద్రబాబు నాయుడు కలిసి ఈ విషయమై చర్చించానని, దీనిపై లోక్ సభలో చర్చించేందుకు నోటీసు ఇవ్వాలని, సుప్రీంకోర్టులో రాష్ట్రం తరుపున అఫిడవిట్ దాఖలు చేయాలని చంద్రబాబు నిర్ణయించారని చెప్పారు. కానీ అవి ఇప్పటికీ అమలు కాలేదని ఉండవల్లి విమర్శించారు. 2019లో విజయవాడలో ఏర్పాటు చేసిన సమావేశంలో మనకు జరిగిన అన్యాయంపై పార్లమెంటులో చర్చించాలని, సుప్రీంకోర్టులో ప్రస్తావించాలని తీర్మానించామని కానీ నాటి ఎన్నికల్లో వైసీపీ గెలిచిందని ఉండవల్లి అరుణ్ కుమార్ లేఖలో పేర్కొన్నారు. ఏపీకి జరిగిన అన్యాయంపై సుప్రీంకోర్టులో రాష్ట్రం తరుపున అఫిడవిట్ దాఖలు చేయాలనికోరారు. ఆ తర్వాత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి కూడా తాను లేఖ రాశానని కానీ తనకు ఎలాంటి సమాధానం రాలేదని ఉండవల్లి పేర్కొన్నారు. అయితే 2022లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరుపున కోర్టుకు హాజరైన సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వీ తాను వేసిన పిటిషన్‌పై విచారణను మూసివేయాలని కోరినట్లు ఉండవల్లి గుర్తుచేశారు. 2014 ఫిబ్రవరిలో పార్లమెంటులో జరిగిన ఘటనలపై, ఏపీకి జరిగిన అన్యాయంపై టీడీపీ, వైసీపీ సభ్యులు చర్చకు నోటీసులు ఇవ్వడం లేదన్న ఉండవల్లి, ఎక్కడైతే మన నోరు నొక్కి సభా నిబంధనలను తుంగలో తొక్కి భారత రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టించారో, అక్కడే మనకు జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి చాటాలని కోరారు. ప్రస్తుతం టీడీపీ, జనసేన పార్టీలు ఎన్డీయే కూటమిలో ఉండటంతో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడానికి ఇదే సరైన సమయమని ఉండవల్లి అరుణ్ కుమార్ అభిప్రాయపడ్డారు. ఈ విషయంలో శ్రద్ధ తీసుకుని, పార్లమెంటు ఉభయ సభల్లోనూ విభజన జరిగిన తీరు, ఏపీకి జరిగిన అన్యాయంపై చర్చకు నోటీసు లిప్పించాలనీ, సుప్రీంకోర్టులో పెండిరగ్‌లో ఉన్న రాష్ట్ర విభజన అంశాన్ని ఒక కొలిక్కి తీసుకురావాలని ఉండవల్లి అరుణ్ కుమార్ పవన్ కళ్యాణ్‌ను కోరారు.

# రాజకీయ పార్టీలే నా వద్దకు వచ్చి పదవులు ఇస్తున్నాయి

అమరావతి డిసెంబర్ 10 (నిఘా న్యూస్) బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. బీజేపీ పార్టీ తరుపున ఆంధ్రప్రదేశ్ నుంచి ఆర్. కృష్ణయ్య పోటీ చేస్తున్నారు. నామినేషన్ అనంతరం మీడియాతో మాట్లాడిన ఆర్. కృష్ణయ్య. బీసీ రిజర్వేషన్లపై చట్టసభల్లో పోరాటం చేస్తానన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం ప్రస్తుత పరిస్థితుల్లో బీజేపీతోనే సాధ్యమన్నారు. బీసీల కోసం తాను చేస్తున్న సేవలను గుర్తించి బీజేపీ ఈ అవకాశం ఇచ్చిందన్నారు. మరోవైపు తాను పార్టీలు మారడం లేదన్న ఆర్. కృష్ణయ్య పార్టీలే తన వద్దకు వస్తున్నాయని అన్నారు. టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన ఆర్. కృష్ణయ్య. ఆ తర్వాతి కాలంలో వైసీపీలో చేరారు. వైసీపీ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. అయితే రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేసిన కృష్ణయ్య.. ఇప్పుడు అదే స్థానానికి బీజేపీ నుంచి పోటీ చేస్తున్నారు.

# మనసక బారిన మంచు ప్రతిష్ట

మొదటి పేజీ తరువాయి...

రావడం కనిపించింది. ఈ సమయంలో లోనికి వచ్చిన మీడియా ప్రతినిధులపై మోహన్‌బాబు ఆగ్రహంతో ఊగిపోయారు. వారిపై చేయిచేసుకున్నారు. బౌన్సర్ల దాడిలో ఓ కెమెరామెన్ కిందపడి పోయారు. మీడియా ప్రతినిధులను బయటకు నెట్టి బౌన్సర్లు గేటుకు తాళం వేశారు. మరోవైపు మంచు కుటుంబంలోని వివాదాలు పరస్పర ఫిర్యాదులతో రచ్చకెక్కాయి. మోహన్‌బాబు ఫిర్యాదు మేరకు హైదరాబాద్ పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో మనోజ్‌పై కేసు నమోద్కెంది. ఇవాళ పెద్దమనుషుల సమక్షంలో జరిగిన మోహన్‌బాబు, విష్ణు, మనోజ్ మధ్య జరిగిన చర్చలు విఫలం అయ్యాయి. ఇది ఆస్తికోసం కాకుండా ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటమని మనోజ్ తెలిపారు. తన భార్య మౌనికతో కలిసి అదనపు డీజీపీ మహేశ్ భగవత్‌ని కలిశారు. న్యాయం కోసం స్టేషన్లో ఫిర్యాదు చేస్తే పోలీసులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ప్రాణహాని ఉందని, భద్రత కల్పించాలని వారు అదనపు డీజీపీకి విజ్ఞప్తి చేశారు.రంగారెడ్డి జిల్లా జల్‌పల్లిలోని మంచు మోహన్ బాబు ఇంటి వద్ద ఉదయం నుంచి హైడ్రామా నెలకొంది. న్యాయం చేయాలంటూ మనోజ్ అదనపు డీజీపీ మహేశ్ భగవత్‌ని కలిసే వరకు పరిస్థితులు దారితీశాయి. ఇంట్లో ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు తనపై దాడికి యత్నించారని మనోజ్ పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కుమారుడు మనోజ్‌తో పాటు ఆయన భార్య మౌనికతో తనకు హాని



ఉందని రాచకొండ కమిషనర్‌తో పాటు పహాడీషరీఫ్ పీఎస్‌లో మోహన్ బాబు సైతం ఫిర్యాదు చేశారు. ఇరువురి ఫిర్యాదులను స్వీకరించిన పోలీసులు కేసులు నమోదు చేశారు. అయితే నిన్న పెద్ద మనుషుల సమక్షంలో మోహన్ బాబుకు, మనోజ్‌కు మధ్య జరిగిన చర్చలు విఫలం అయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరువురు స్టేషన్ లో పరస్పరం ఫిర్యాదులు చేశారు. తాజాగా ఇవాళ విదేశాల నుంచి తిరిగి వచ్చిన పెద్ద కుమారుడు విష్ణుకు మోహన్ బాబు ఎయిర్‌పోర్ట్‌లో స్వాగతం పలికి ఇంటికి తీసుకొచ్చారు. అనంతరం సన్నిహితుల సమక్షంలో మోహన్ బాబు, విష్ణు, మనోజ్ సమస్య పరిష్కారానికి చర్చలు జరిపారు. ఈ క్రమంలోనే కాసేపటికి ఉన్నపళంగా చర్చల మధ్యలోంచే భార్య మౌనికతో పాటు బౌన్సర్లను తీసుకొని మనోజ్ బయటకు వచ్చారు. చర్చల సమయంలో తన భార్యతో పాటు తన బౌన్సర్లను బయటకు పంపే ప్రయత్నం చేశారని మనోజ్ మీడియాకు తెలిపారు. పోలీసులు సైతం తనకు రక్షణ కల్పిస్తామని నమ్మబలికి తన బౌన్సర్లనే బెదిరించారని మనోజ్ వివరించారు. పోలీసుల ఏకపక్ష ధోరణిని ఖండిస్తున్నానని స్పష్టం చేశారు. ఈ వివాదంలో తన భార్యతో పాటు ఏడు నెలల కుమార్తెను లాగడం అమానుషం అంటూ మనోజ్ ఆవేదన వ్యక్తం చేశారు. మోహన్ బాబు నివాసం వద్ద నుంచి మనోజ్ వెళ్లిపోయిన తర్వాత ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. మనోజ్ బౌన్సర్లకు, విష్ణు బౌన్సర్లకు మధ్య వివాదం తలెత్తి ఘర్షణకు దారితీసింది. జోక్యం చేసుకున్న విష్ణు ఇరువర్గాల బౌన్సర్లకు సర్దిచెప్పి పరిస్థితి అదుపులోకి తెచ్చారు. మనోజ్ తరఫు బౌన్సర్లను విష్ణు గేటు బయటకు పంపించారు. అనంతరం ఆయన తరఫు బౌన్సర్లను మందలించారు. ఈ క్రమంలో మనోజ్ తరఫు బౌన్సర్లను భూమా మౌనిక మందలించారు. ఘర్షణ వాతావరణం తలెత్తేలా ప్రవర్తించొద్దని సూచించారు.అనంతరం బౌన్సర్లంతా గేటులోపలికి వెళ్లారు. ఇదిలా ఉండగా మోహన్‌బాబు నివాసానికి ఏసీపీ లక్ష్మీకాంత్‌రెడ్డి, సీఐ గురువారెడ్డి చేరుకున్నారు. మోహన్ బాబు వాంగ్మూలం నమోదు చేసుకుని వెళ్లిపోయారు. అనంతర ఓ న్యాయవాది మోహన్‌బాబు ఇంట్లోకి వెళ్లారు. తదుపరి తీసుకోవాల్సిన చర్యల గురించి, చట్టప్రకారం ముందుకెళ్లాల్సిన తీరు గురించి మోహన్‌బాబు న్యాయవాదితో చర్చించినట్లు సమాచారం. మరోవైపు ఏ కుటుంబంలో నైనా గొడవలు సర్వసాధారణమని ఎంతో మంది కుటుంబాల్లో వివాదాలను పరిష్కరించి కలిపానని మోహన్ బాబు తెలిపారు. తమ కుటుంబంలో తలెత్తిన వివాదాన్ని కూడా సామరస్యంగా పరిష్కరించుకుంటామని వెల్లడిరచారు. కానీ పరిస్థితులు అందుకు భిన్నంగావున్నాయి. ఆత్మ గౌరవం కోసం చేస్తున్న పోరాటంలో తనకు న్యాయం జరిగే వరకూ ఎక్కడి వరకైనా వెళ్తానని మనోజ్ స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే భార్య మౌనికతో వెళ్లి డీజీపీ జితేందర్‌ను కలిశారు. పోలీసుల తీరుతో పాటు తనకు జరుగుతున్న అన్యాయం గురించి వివరించారు. ఇక ఈ ఘటనలో పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటారనేది ఆసక్తికరంగా మారింది.

# గ్రూప్-2 పరీక్షలు యథాతథం

## వాయిదాకు హైకోర్టు నిరాకరణ

హైదరాబాద్, డిసెంబర్10 (నిఘా న్యూస్) తెలంగాణ గ్రూప్ 2 పరీక్షలు మరో నాలుగు రోజుల్లో జరగనున్నాయి. ఈ క్రమంలో ఇప్పటికే హాల్ టికెట్లు కూడా టీజీపీఎస్సీ విడుదల చేసింది. అయితే గ్రూప్ 2 పరీక్ష వాయిదా వేయాలని కోరుతూ కొందరు అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. వీటిని సోమవారం విచారించిన హైకోర్టు వాయిదాను తిరస్కరించింది. డిసెంబరు 15, 16 తేదీల్లో జరగనున్న పరీక్షలకు ఇప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయని, ఈ పరిస్థితుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. కాగా డిసెంబరు 16న రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు (ఆర్ఆర్‌బీ) పరీక్షలున్నందున గ్రూప్ 2ను వాయిదా వేయాలని కోరుతూ టీజీపీఎస్సీకి ఇచ్చిన వినతిపత్రంపై స్పందించకపోవడాన్ని సవాలు చేస్తూ ఆర్.జ్యోతి అనే అభ్యర్థితోపాటు వివిధ జిల్లాలకు చెందిన సుమారు 22 మంది అభ్యర్థులు హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ పుల్లా కార్తీక్ ఇరు పక్షాల వాదనలు విన్నారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ డిసెంబర్ 16న గ్రూప్ 2 కి సంబంధించి పేపర్ 3, 4 పరీక్షలు ఉన్నాయని, అదేరోజు ఆర్ఆర్‌బీ పరీక్ష కూడా ఉందని అన్నారు. రెండిరటికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు ఒక పరీక్ష రాస్తే మరో పరీక్షను కోల్పోవల్సి వస్తుందని, అందువల్ల గ్రూప్ 2 పరీక్షలను రీషెడ్యూల్ చేయమని కోరుతూ టీజీపీఎస్సీకి నవంబరు 25న వినతిపత్రం ఇచ్చినా పట్టించుకోలేదన్నారు.ఇక మరోవైపు టీజీపీఎస్సీ తరఫు న్యాయవాది రాజశేఖర్ వాదనలు వినిపిస్తూ.. 783 పోస్టులకు 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని, ఇప్పటికే హాల్‌టికెట్లు కూడా డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపారు. పరీక్ష నిర్వహణకు ఏర్పాట్లన్నీ పూర్తయ్యాయన్నారు. కేవలం 22 మంది కోసం పరీక్ష వాయిదా వేస్తే కొందరికే ప్రయోజనం ఉంటుందని, మిగతా లక్షల మంది అభ్యర్థులు నష్టపోయే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి పరీక్ష ఏర్పాట్లన్నీ పూర్తయినందున.. ఈ స్థాయిలో పరీక్షలు వాయిదా వేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది. ఈ పిటిషన్‌పై వివరణ ఇవ్వాలంటూ టీజీపీఎస్సీకి నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను ఫిబ్రవరి 6కు వాయిదా వేసింది.కాగా తెలంగాణలో గ్రూప్ 2 పరీక్షల హాల్ టికెట్లు తాజాగా విడుదలయ్యాయి. డిసెంబర్ 15, 16 తేదీల్లో జరగనున్న ఈ పరీక్షల హాల్‌టికెట్లను టీజీపీఎస్సీ తన అధికారిక వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకునేందుకు అందుబాటులోకి లింక్ తీసుకు వచ్చింది. మొత్తం 4 పేపర్లకు ఈ పరీక్షలు ఉంటాయి. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో ఈ పరీక్షలు జరగనున్నాయి. ఈ పోస్టుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 5.51లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరంతా పరీక్షకు హాజరుకానున్నారు. ఇతర సమాచారం కోసం టీజీపీఎస్సీ హెల్ప్‌లైన్ నంబర్లు 040-22445566/ 23542185/23542187ను సంప్రదించవచ్చు.

# టెక్ యుద్ధాల్లో ఎవరూ విజేతలు ఉండరు



న్యూఢిల్లీ డిసెంబర్10(నిఘా న్యూస్) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన హెచ్చరికలకు.. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ గట్టిగానే కౌంటర్ ఇచ్చారు. అమెరికా-చైనా వాణిజ్యం గురించి ప్రస్తావించిన ట్రంప్.. చైనా వస్తువులపై భారీగా పన్నులు వేస్తానంటూ పేర్కొన్నారు. అయితే తాజాగా ట్రంప్ వ్యాఖ్యలపై స్పందించిన జిన్‌పింగ్ అమెరికా-చైనా మధ్య పన్నులు, టెక్ యుద్ధాల్లో విజేతలు ఎవరూ ఉండరని స్పష్టం చేశారు. అదే సమయంలో తమ చైనా ప్రయోజనాలను రక్షించుకుంటామని జిన్‌పింగ్ తేల్చి చెప్పారు.మరికొన్ని రోజుల్లో అమెరికా అధ్యక్షుడి కుర్చీలో కూర్చోనున్న రిపబ్లికన్ పార్టీ నేత డొనాల్డ్ ట్రంప్.. దౌత్యపరంగా, వాణిజ్యం సహా ఇతర రంగాల్లో అమెరికాతో వివిధ దేశాలకు ఉన్న సంబంధాలపై తన విజన్‌ను బయటపెడుతున్నారు. అయితే తాను అధికారంలోకి వస్తే.. కొన్ని దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై భారీగా ట్యాక్స్‌లు విధిస్తానని ఇప్పటికే ప్రకటించారు. ఇందులో భారత్, చైనాలు కూడా ఉన్నాయి. అయితే ఈ విషయంపై తాజాగా చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ కౌంటర్ ఇచ్చారు. చైనా-అమెరికా మధ్య వాణిజ్య యుద్ధంలో విజేతలు ఉండరని జిన్‌పింగ్ వ్యాఖ్యానించారు. ట్యాక్స్, టెక్ యుద్ధాల్లో ఎవరూ విజయం సాధించలేరని స్పష్టం చేశారు.పన్నుల యుద్ధం, వాణిజ్య యుద్ధం, టెక్నాలజీ వార్ అనేవి ఆర్థిక చట్టాలకు విరుద్ధంగా నడుస్తాయని, ఇందులో ఎవరూ విజేతలు ఉండరని తాజాగా చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ పేర్కొన్నారు. వరల్డ్ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ వాణిజ్య సంస్థ వంటి 10 అంతర్జాతీయ సంస్థల అధినేతలతో భేటీ అయిన జిన్‌పింగ్. ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలోనే తమ సొంత వ్యవహారాలతోపాటు అభివృద్ధి, భద్రత, సార్వ భౌమాధికారాన్ని పరిరక్షించు కునేందుకు చైనా కట్టుబడి ఉన్నట్లు జిన్‌పింగ్ చెప్పారు. ఈ సందర్భంగా ప్రస్తుతం చైనాలో కొనసాగుతున్న ఆర్థిక మందగమనంపై స్పందించిన జిన్‌పింగ్ ఈ సంవత్సరం 5 శాతం ఆర్థిక వృద్ధి సాధిస్తామనే లక్ష్యం అందుకుంటామని తేల్చి చెప్పారు. ప్రపంచ ఆర్థిక వృద్ధిలో చైనా కీలక పాత్ర పోషించడం కొనసాగుతుందని ఈ సందర్భంగా జిన్‌పింగ్ స్పష్టం చేశారు. ప్రస్తుతం అన్ని దేశాల ఆర్థిక వ్యవస్థలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్న జిన్‌పింగ్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను నిర్మించేందుకు అన్ని దేశాలు ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. అయితే కొన్ని రోజుల క్రితం జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో గెలిచిన డొనాల్డ్ ట్రంప్. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో మాట్లాడినట్లు వార్తలు చక్కర్లు కొట్టాయి. అయితే జిన్‌పింగ్‌తో మాట్లాడానని ఆయన బాగా కలిసిపోయినట్లు ట్రంప్ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. కానీ చైనా మాత్రం ఈ విషయాన్ని స్పష్టం చేయలేదు.అమెరికా ఎన్నికల ప్రచారంలోనే తాను అధికారంలోకి వస్తే చైనా ఎగుమతులపై 60 శాతం పన్నులు విధిస్తానని డొనాల్డ్ ట్రంప్ తేల్చి చెప్పారు. ఫెంటానిల్‌ను అరికట్టడంలో చైనా విఫలమైతే అదనంగా మరో 10 శాతం ట్యాక్స్‌లు వేస్తానని తీవ్ర హెచ్చరికలు చేశారు. ట్రంప్ వ్యాఖ్యలతో చైనా కూడా గట్టిగానే స్పందిస్తోంది. చట్టాన్ని ఉల్లంఘించి అమెరికాకు చెందిన చిప్ తయారీ సంస్థ ఎన్‌విడియాపై దర్యాప్తు చేయనున్నట్లు చైనా తాజాగా ప్రకటించింది. చైనా చిప్ తయారీ రంగంపై అమెరికా విధించిన ఆంక్షలకు ప్రతీకారంగానే చైనా ఈ చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది.

# సతీసమేతంగా ఢిల్లీ చేరుకున్న రేవంత్

హైదరాబాద్ డిసెంబర్ 10 (నిఘా న్యూస్) తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీ పర్యటనకు వెళ్తున్నారు. ఈసారి ఒంటరిగా కాకుండా కుటుంబ సమేతంగా హస్తినకు వెళ్తున్నారు. రేవంత్ రెడ్డి. మొదట ఢిల్లీకి వెళ్లి.. అటు నుంచి రాజస్థాన్‌లోని జైపూర్‌కు వెళ్లనున్నారు. ఈ నెల 11, 12, 13 తేదీల్లో సీఎం రేవంత్ రెడ్డి అక్కడే ఉండనున్నట్టు అధికారిక వర్గాలు తెలిపారు. కాగా మంగళవారం సాయంత్రమే శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి ఢిల్లీకి పయనం అయ్యారు. అక్కడి నుంచి జైపూర్‌కు వెళ్లనున్నారు. జైపూర్‌లో తమ బంధువుల వివాహ వేడుక ఉండగా దానికి రేవంత్ రెడ్డి కుటుంబ సమేతంగా హాజరుకానున్నారు. జైపూర్‌లో వివాహ కార్యక్రమానంతరం.. రేవంత్ రెడ్డి మళ్లీ ఢిల్లీకి చేరుకోనున్నట్టు తెలుస్తోంది. ఓవైపు, బంధువుల పెళ్లికి హాజరవటమే కాకుండా మరోవైపు రాజకీయ వ్యవహారాల్లో కూడా రేవంత్ రెడ్డి పాల్గొననున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో పలువురు కేంద్ర మంత్రులను కలిసేందుకు ఇప్పటికే రేవంత్ రెడ్డి అపాయింట్మెంట్లు కూడా తీసుకున్నట్టు సమాచారం. వివిధ పథకాల కింద రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ఆయా శాఖల నుంచి గ్రాంట్లను విడుదల చేయాలని కేంద్ర మంత్రులను కోరే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు ఈ మూడు రోజుల పర్యటనలో భాగంగానే, సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీ నేతలతో కూడా భేటీ అయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. పీసీసీ కార్యవర్గం ఏర్పాటుపై చర్చించే అవకాశం ఉండటంతో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జ్ దీపా దాస్‌మున్షీ కూడా ఢిల్లీలో అందుబాటులో



ఉండన్నట్టు సమాచారం. వీటితో పాటు రేవంత్ రెడ్డి ఎప్పుడు ఢిల్లీకి వెళ్లినా వినిపించే, ఇప్పుడో అప్పుడో అంటూ ఊరించే మంత్రివర్గ విస్తరణ అంశం కూడా అధిష్ఠానం దగ్గర ప్రస్తావనకు వచ్చే అవకాశం ఉండొచ్చన్న చర్చ కూడా జరుగుతోంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఈ నెలాఖరులోగా మంత్రివర్గ విస్తరణపై ఈ సారైనా ఓ నిర్ణయం వెలువడుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. అటు ఫ్యామిలీ టూర్ ఇటు పొలిటికల్ టూర్ రెండూ కలిపి మూడు రోజుల పాటు రేవంత్ రెడ్డి బిజీబిజీగా గడపనున్న నేపథ్యంలో ఈ పర్యటనకు సర్వత్రా ప్రాధాన్యత సంతరించుకుంది.



# రాజ్యసభ చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం

న్యూఢిల్లీ డిసెంబర్ 10 (నిఘా న్యూస్) రాజ్యసభ నుంచి తాము తరచూ వాకౌట్ చేయాల్సిన పరిస్థితికి చైర్మన్ ధన్‌ఖర్ వైఖరే కారణమని విపక్ష ఎంపీలు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టారు. ఈ తీర్మానంపై ఇండియా కూటమి పార్టీలైన తృణమూల్, ఆమ్ ఆద్మీపార్టీ, సమాజ్ వాదీపార్టీ, డీఎంకే, ఆర్జేడీ తదితర పార్టీలకు చెందిన 50 మందికిపైగా ఎంపీలు సంతకాలు చేశారు. ఎంపీలు సంతకాలు చేసిన ఈ నోటీసులను రాజ్యసభ సెక్రటేరియట్‌కు సమర్పించారు. చైర్మన్‌కు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడం భారత పార్లమెంటరీ చరిత్రలోనే ఇది మొదటిసారి. రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు మాట్లాడేందుకు లేచి నిలబడినపుడు చైర్మన్ ఆయనకు అవకాశం ఇవ్వాలని, కాని కాంగ్రెస్ అధ్యక్షుడు, సభలో ప్రతిపక్ష నాయకుడు మల్లికార్జున ఖర్గే లేచి నిలబడగానే మైక్రోఫోన్‌ను చైర్మన్ తరచు కట్ చేస్తున్నారని విపక్ష ఎంపీలు వాదిస్తున్నారు. పార్లమెంటరీ నిబంధనలు, సాంప్రదాయాల ప్రకారం సభ నడవాలని, కాని తాము ఫిర్యాదు చేసిన ప్రతిసారి తమను ఛాంబర్‌లోకి పిలిచి సర్దుబాటు చేసేందుకు చైర్మన్ ప్రయత్నిస్తున్నారే తప్ప నిబంధనలను పాటించాలని భావించడం లేదని సీనియర్ ప్రతిపక్ష నాయకుడు ఒకరు తెలిపారు.

# అమరావతి నిర్మాణ పనులకు... 11467 కోట్లు విడుదల

మొదటి పేజీ తరువాయి...

నివాసాల నిర్మాణాలు ఉన్నాయి. న్యాయమూర్తులు, మంత్రులు, సీనియర్ ఐఏఎస్ అధికారుల బంగ్లాల నిర్మాణం కోసం నిధుల మంజూరుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ప్రభుత్వ కాంప్లెక్స్ నిర్మాణంలో భాగంగా సచివాలయ టవర్లు, అసెంబ్లీ, రాజధాని పరిధిలో మౌలిక సదుపాయాల నిర్మాణం కోసం నిధులను వెచ్చించాలని నిర్ణయించింది. హ్యాపీనెస్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా 1200 ఫ్లాట్స్‌తో నిర్మించనున్న 12 టవర్ల నిర్మాణానికి 984 కోట్ల రూపాయలు ఖర్చు చేయనుంది ప్రభుత్వం. అమరావతిలో కొండవీటి వాగు, పాలవాగును వెడల్పు చేయటంతో పాటు శాఖమూరు, నీరు కొండ దగ్గర రిజర్వాయర్ నిర్మాణం కోసం 1585 కోట్ల రూపాయలు వెచ్చించనుంది.రైతులకు ఇచ్చిన రిటర్నబుల్ లే అవుట్‌లలో రోడ్లు, మౌలిక వసతుల కోసం ఇప్పటికే 3,859 కోట్లు కేటాయించింది ప్రభుత్వం. జనవరిలో పనులు ప్రారంభించి, మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేసేలా అడుగులు వేస్తోంది. అమరావతి అభివృద్ధిలో భాగంగా తొలిదశలో 15 వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టనున్నారు. అత్యున్నత ప్రమాణాలతో అమరావతిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తారు, ట్రంకు రోడ్లను నిర్మిస్తారు. వరద నీటి నిర్వహణ పనులు, రిజర్వాయర్ల పునరుద్ధరణ, వరదను తట్టుకునే వ్యవస్థలను నిర్మిస్తారు. స్వచ్ఛమైన నీటి సరఫరా వ్యవస్థ, రోడ్లు, పార్కులు, హరిత నిర్మాణాలు చేపడుతారు. అత్యున్నత ప్రమాణాలతో ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. అందుకు అనుగుణంగానే అడుగులు పడుతున్నాయి.

# ఈనెల 17 నుండి తెలంగాణలో రాష్ట్రపతి బస

మొదటి పేజీ తరువాయి...

నియమించి పాము పట్టే పనిని ముందుగానే పూర్తి చేయాలని అటవీశాఖ అధికారులకు సూచించారు. రాష్ట్రపతి నిలయంలో 24 గంటలూ పాములు పట్టే బృందాన్ని ఏర్పాటు చేయాలని సీఎస్ ఆదేశించారు. అలాగే, సమన్వయంతో నిలయం పరిసరాల్లో కోతుల బెడదను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలన్నారు. తేనెటీగలను పట్టుకోవడం ముందుగానే జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రాష్ట్రపతి నిలయం సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని, జారీ చేసినవన్నీ ముందుగానే పరిష్కరించేలా చూడాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశించారు. పోలీసు శాఖ తగిన భద్రతా ఏర్పాట్లు, సరైన ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని సూచించారు. అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని కోరారు. వైద్యారోగ్యశాఖ సహాయక సిబ్బందితో పాటు అర్హులైన వైద్యుల సేవలను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అవసరమైన బారికేడ్లు, ఇతర ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రాష్ట్రపతి బస చేసే ప్రదేశం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. అన్ని వేదికల వద్ద అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖకు చెప్పారు.



బెంగుళూరులో జరిగిన ఆల్ ఇండియా లాన్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో ఐజిపి చంద్రశేఖర్ రెడ్డి, నారాయణపేట అదనపు అడిషనల్ ఎస్.పి.ఎండి. రియాజ్ సాధించిన విజయానికి అదనపు ఎస్పీ, జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ ని కలిశారు. ఎస్పీ అదనపు ఎస్పీ కి శుభాకాంక్షలు తెలిపి నారాయణపేట జిల్లా నుండి నేషనల్ లెవెల్ లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించడ వల్ల తెలంగాణ రాష్ట్రానికి, జిల్లా పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావడం ఆనందంగా ఉందని ఎస్పీ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

*-నారాయణపేట, డిసెంబార్ 10 (నిఘా న్యూస్)*

## వైసిపి నేతల కబ్జాలను తొలగిస్తాం

### పేదలకు న్యాయం చేస్తాం: రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** ప్రజలు భూ సంబంధిత సమస్యలను రెవిన్యూ సదస్సుల వేదికగా పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి సూచించారు. మంగళవారం నియోజకవర్గంలోని రాజుపాలెం మండలం, కూలూరు గ్రామంలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సుకు హాజరైన ఆయన ప్రజల నుండి భూ సమస్యల మీద వచ్చిన వినతి పత్రాలను స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామ రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేసింది ప్రజల భూ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకే అని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో భూములను ఆక్రమించి సర్వే నంబర్లు అవకతవకలు జరిపించారని, వాటన్నిటినీ ఈ కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తుందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనని స్పష్టం చేశారు. ఈ. కార్యక్రమంలో స్థానిక నాయకులు, మండలంలోని సంబంధిత శాఖల అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయ కార్యవర్గాన్ని సన్మానించిన జలీల్ పాష



**రామంతపూర్, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం నూతన కమిటీ చైర్మన్ నామ్ రాజి రెడ్డి, సభ్యులు విశాల్ రెడ్డి, సతీష్ గౌడ్,బొడ్డు బాలయ్య,మోగిళి లింగం, మెంగా శోభ, ముత్యాల జంగయ్యను కాంగ్రెస్ నాయకులు ఎంఎ జలీల్ పాషా మంగళవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఎ జలీల్ పాష మాట్లాడుతూ వందల సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయానికి నూతన కమిటీ ఎన్నిక కావడం శుభ పరిణామం అన్నారు. అనంతరం శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం చైర్మన్ నామ్ రాజిరెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన పాలకమండలి భక్తుల అభీష్టం మేరకే ఆలయ అభివృద్ధి పనులు చేపడతామని పేర్కొన్నారు. నూతన కమిటీ సభ్యుల సమన్వయంతో ముందుకు వెళ్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శేఖర్, వంజరి అంజయ్య, మల్లేష్, కరుణాకర్, చెంచులు, ఉదయ్, చౌదరి, నదీమ్ పాల్గొన్నారు.

## వసంతపురి కాలనీలో మహా పడి పూజ



**మల్కాజిగిరి, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి వసంత పురి కాలనీ లో అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవం జరిగింది. జగదీష్ చారి కల్పన దంపతులు నిర్వహించిన ఈ పడిపూజ మహోత్సవం ఆనంద్ చారి గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో హరి హర పుత్రుడు అయ్యప్ప స్వామికి అద్భుతంగా అభిషేకాలు చేసి, పల్లకీ ఊరేగింపు చేయడం జరిగింది. ఈ పడిపూజ మహోత్సవానికి వందలాది అయ్యప్ప దీక్షాపరులు, భక్తులు, ఈ మహోత్సవ కార్యక్రమంలో అతిథులుగా నరసింహ చారి గురుస్వామి, బచ్చు విశ్వనాథ్ గుప్త గురు స్వామి, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ గురుస్వామి పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సాయం



**చౌటుప్పల్, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామంలో ఇటీవల మృతి చెందిన కళ్లెం రోశయ్య కుటుంబానికి ఆదిత్య మెడికల్ హాల్ ఆధ్వర్యంలో సమిష్టి ఫౌండేషన్ వారు నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుడు మైలారం రాజు, బండమీది యాదగిరి, తాటి అమర్, నిమ్మల నాగరాజు, మైలారం రాము, పొట్ట రాఘవేంద్ర, పొట్ట పాండు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారుల నైపుణ్యాన్ని.. వెలికి తీసేందుకే సీఎం కప్ పోటీలు

### తహసీల్దార్ మోతిరాం

**లోకేశ్వరం, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** మండలంలోని గడ్ చందా గ్రామంలో గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే సీఎం కప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకట రమేష్, అన్నారు. మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి క్రీడలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీవో సోలమన్ రాజ్, మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీఎం కప్ పోటీల్లో క్రీడాకారులు పాల్గొని తమ సత్తా చాటాలని క్రీడాకారులకు సూచించారు. మూడు రోజుల పాటు కబడ్డీ, ఫుట్ బాల్, వాలీబాల్, ఖోఖో క్రీడలతో పాటు అథ్లెటిక్ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్‌మోతిరాం,ఎంపీడీవో వెంకట రమేష్, ఏపీవో సోలోమన్ రాజ్,డిటిరవీందర్‌నాయక్, ఆర్ ఐ బాల కిసాన్,బి ఆర్ఎస్.మండల అధ్యక్షులు. కరిపే శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.

# సివరేజ్ పైప్ లైన్ పనులకు భూమి పూజ

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**చిలుకా నగర్, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** చిలుకా నగర్ డివిజన్ లోని మల్లికార్జున్ నగర్ కాలనీలో సుమారు 20 లక్షల వ్యయంతో పలు వీధుల్లో నూతన సీవరేజ్ పైప్ లైన్ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి హాజరై చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ గీతతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్ గీత సారథ్యంలో వేగంగా అభివృద్ధి చెందుతుందని ప్రశంసించారు. కార్పొరేటర్ గీత మాట్లాడుతూ గడిచిన నాలుగు సంవత్సరాలలో చిల్కానగర్ డివిజన్లో సుమారు 80 కోట్లతో అభివృద్ధి చేశామని తెలిపారు. మంగళవారం సుమారు 20 లక్షల వ్యయంతో సీవరేజ్ పైప్ లైన్ పనులకు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో కలిసి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలుపుతూ చిల్కానగర్ డివిజన్ పై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ నిధుల సేకరణలో ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి కి డివిజన్ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎమ్ డబ్ల్యూ ఎస్ అధికారులు జనరల్ మేనేజర్ సంతోష్ కుమార్, డీజీమ్ రజనీకాంత్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీనియర్ నాయకులు ఎద్దుల కొండల్ రెడ్డి, కోకొండ,బాణాల నారాయణరెడ్డి, ఈరేల్లి రవీందర్ రెడ్డి, పిట్టల నరేష్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బలరాం, రామాంజనేయులు,సకినాల



ప్రసాద్, ప్రతాప్ రెడ్డి, ఎండి.హనీఫ్, బాలేందర్, నర్సింగ్ నేత,కుమార్, ఫారూఖ్, ఓబేద్, అక్షయ్,శ్యామ్,జయమ్మ, రాయలమ్మ, రమ, విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, మల్లికార్జున్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, అశోక్ చారి, ప్రధాన కార్యదర్శి పెంటయ్య, అసోసియేషన్ సభ్యులు సంతోష్ రెడ్డి , ప్రసాద్ చారి, సుందర్, ఉపేందర్,నరసింహ రెడ్డి, పాండు,సంతు,విష్ణు,మెగా రెడ్డి, బాబురావు యాదవ్,జై కిషన్,యాదగిరి,నరసింహ చారి,రామచంద్రనాయక్, ఓర్సు లింగయ్య, సత్యనారాయణ చారి, ధర్మారెడ్డి, దాసరి శ్రీనివాస్ కాలనీ మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# దళిత హక్కులే మానవ హక్కులు డిబిఎఫ్ రాష్ట్ర

### ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్

**హసన్‌పర్తి, డిసెంబరు 10 (నిఘా న్యూస్):** సమాజంలో మనిషిని మనిషిగా చూడ నిరాకరించిన మానవ సమాజంలో దళితులకు హక్కులను ప్రసాధించిన మహానుభావుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని దళితుల హక్కులే మానవ హక్కులని,వివక్షత లేని మానవ సమాజ నిర్మాణమే అసలైన లక్ష్యమని ఉద్యమించాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ అన్నారు. మంగళవారం హసన్‌పర్తి మండలం దేవన్నపేట గ్రామంలో భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా డిబిఎఫ్ ఆద్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ డిసెంబరు పది 1948లో ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని ప్రకించిందని, భారత రాజ్యాంగం రచించి డెబ్బై అయిదు సంవత్సరాలు గడుస్తున్న నేటికి దళితులపై దాడులు దౌర్జన్యాలు, హత్యలు అత్యాచారాలు పరంపరంగా కొనసాగుతున్నాయన్నారు. భారత రాజ్యాంగం రూపంలో దళితులకు హక్కులను ప్రసాదించక పోయుంటే ఈ మనువాధుల కుట్రలకు దళిత జాతి బలై పోయేదని,స్వేచ్ఛ, సమానత్వం కోసం గళం ఎత్తి నినదించాలని అన్నారు. ఈ




కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, డిబిఎఫ్ నాయకులు ఇసంపల్లి కిరణ్, చుంచు కృష్ణ, క్రాంతి, సందెల పౌలు,అరే సంతోష్, రాజయ్య, చంటి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగ సాయన్న జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలి

**రామంతాపూర్, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ, పేదలకు అండగా నిలిచి అమరుడైన పండుగ సాయన్న 134 వ వర్ధంతిని మంగళవారం మహాత్మ జ్యోతిరావు పూలే సేవా సంస్థ ఆధ్వర్యంలో రామంతపూర్ ముదిరాజ్ సంఘం వద్ద నిర్వహించారు. రామంతపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బుర్ర మహేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ భూస్వామ్య వ్యవస్థను ఎదిరించి పేదలకు సంక్షేమ ఫలాలు అందించిన గొప్ప వీరుడు అని



కొనియాడారు. ఇప్పటికీ పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన పండుగ సాయన్న జానపదాల్లో సజీవంగా నిలిచిన మహనీయుడు అన్నారు. పండుగ సాయన్న జీవిత చరిత్ర ను పాఠ్యాంశముగా చేర్చాలని, ట్యాంకుబండ్ పై సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసి, జయంతి, వర్ధంతి లను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గంగపుత్ర సంఘం అధ్యక్షులు దీటీ మల్లయ్య, సురేష్ ముదిరాజ్, శ్రీశైలం ముదిరాజ్, మురళీకృష్ణ, నడిబొడ్డు చంద్రం ఎం.మల్లేష్ కే.లక్ష్మణ్ తదితరులు పాల్గొని పండుగ సాయన్నకు ఘనంగా నివాళులర్పించారు.

# బిసిలకు ప్రాతినిధ్యం కోసం కులగణన చేపట్టాలి

### జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అదనపు సెక్రటరీ జనరల్ వెంకట కృష్ణయ్య యాదవ్

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** బిసిలకు చట్ట సభల్లో ప్రాతినిధ్యం కోసం కులగణన చేపట్టాలని జాతీయ బి.సి.సంక్షేమ సంఘం రాష్ట్ర అదనపు సెక్రటరీ జనరల్ వెంకట కృష్ణయ్య యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిసిల కుల గణన చేపట్టి చట్టసభల్లో మరియు స్థానిక సంస్థల ఎన్నికలలో బిసి లకు జనాభా దామాషా నిష్పత్తి ప్రకారం 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని, మహిళా రిజర్వేషన్లలో బిసి మహిళలకు ప్రత్యేక బిసి సబ్ కోటా కేటాయించాలనే డిమాండ్లతో జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లాకా వెంగళరావు నాయకత్వంలో సంఘంలోని వివిధ విభాగాలకు చెందిన కమిటీలతో రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేసి ప్రధాన సమస్యల పరిష్కారం కోసం త్వరలో ఉద్యమ పోరుబాటకి కార్యాచరణ రూపొందించనున్నామని వివరించారు. గత సంవత్సరం రాష్ట్ర అధ్యకు లాకా వెంగళరావు సారధ్యంలో బిసిల సమస్యలపై మరో స్వతంత్ర పోరాట యాత్ర చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా రథ యాత్రను విజయవంతం చేసిన ఏకైక నాయకుడు లాకా వెంగళరావు అని తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీ స్థాయిలో ఉద్యమాలు చేపట్టి విజయవంతం చేసిన ఘనత లాకా వెంగళరావుకే దక్కుతుందని



కొనియాడారు. బిసి సమస్యల పట్ల సంపూర్ణ అవగాహన, పోరాట పటిమగల రాష్ట్ర అధ్యక్ష లాకా వెంగళరావు సారధ్యంలో త్వరలో చేపట్టబోమే ఉద్యమ పోరుబాటకు రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం శ్రేణులు మరింత ఐక్యతతో సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ సలహాదారులు నాగమళ్ళ శంకర్, జిల్లా కన్వీనర్ మాదాసు మురళీ, జిల్లా ఉపాధ్యక్షులు దేవానంద్, మాడిశెట్టి ప్రతాప్, జిల్లా కార్యదర్శులు సుబ్బరాజు, వరికూటి సుబ్బరాయుడు, వెంకటేష్, గుర్రం రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పండుగ సాయన్నకు మత్స్యకార సంఘం నివాళి



**పెబ్బేరు, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ,పేదలకు అండగా నిలిచి అమరుడైన పండుగ సాయన్నకు పెబ్బేరు మండల మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లర్పించారు. పండుగ సాయన్న వర్ధంతి సందర్భంగా మంగళవారం పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మత్స్యకార సంఘం మండల అధ్యక్షులు గోల్డ్ బాలస్వామి, గోనెల సహదేవుడు మాట్లాడుతూ పాలమూరు జిల్లాలో పేద కుటుంబంలో జన్మించిన పండుగ సాయన్న తన చిన్నతనం నుండే పేదరికంలో ఉన్న ప్రజలకు ఆకలి తీర్చడం కోసం అక్రమ సొమ్మును దోచి పేద ప్రజల కు పంచిన మహాయోదుడని కొనియాడారు. 150 సంవత్సరాల క్రితమే సమ సమాజం గురించి అలోచించి అమలు పరిచిన మహావ్యక్తి సాయన్న అని పేర్కొన్నారు. పండుగ సాయన్న జీవిత చరిత్రను పాఠ్యాంశముగా చేర్చాలని,ట్యాంకుబండ్ పై సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసి, జయంతి, వర్ధంతి లను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు చింతకాయల కురుమూర్తి, కర్రెన్న, చంద్రమౌళి, జ్యోతిరావు పూలే గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు, యువజన సంఘం అధ్యక్షుడు గొనేల భరత్,గొనేల రఘు, అరవింద్, దేవి ప్రసాద్ చెన్నయ్య తిరుమలేష్, రాజు, రఘు, శ్రీను, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

### గ్రామాల్లో సమస్యలు లేకుండా చూస్తాం ముధోల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్



**లోకేశ్వరం, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** లోకేశ్వరం,మండల కేంద్రంలో గల పలు సమస్యలు మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ దృష్టికి తీసుకెళ్లిన మండల నాయకులు భారత్ గ్యాస్ వద్ద గల స్మశాన వాటిక కు బర్నింగ్ పాయింట్, పెద్దమ్మ తల్లి ఆలయానికి ప్రహరీ గోడ నిర్మాణం, లోకేశ్వరం మండల కేంద్రంలో మల్లన్న దేవాలయం నిర్మాణం కోసం విజ్ఞప్తి చేశారు. సీసీ రోడ్ల గురించి భైంసాలో ముథోల్ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణ రావు పటేల్ దృష్టికి తీసుకెళ్లిన లోకేశ్వరం మండల కేంద్ర తాజా మాజీ సర్పంచ్ కపిల్ వెంటనే స్పందించి అందుకు తగిన ప్రపోజల్స్ ని సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపించి పనులు వెంటనే చేపట్టేలా హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, నాయకులు లక్ష్మణ్ రావు, రసూల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం



**చిలుకానగర్, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత టిఆర్ఎస్ పార్టీ చిల్కానగర్ డివిజన్ నాయకులతో కలిసి తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేయడం జరిగింది. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, చిలుకానగర్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళ నాయకురాలు, బస్తీ వాసులు పాల్గొన్నారు.

## ఈ నెల 22న శ్రీ కాలభైరవుని బ్రహ్మోత్సవాలు

### మంత్రి కొండా సురేఖని బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించిన కమిటీ సభ్యులు



**ఉప్పల్, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లే అవుట్‌లోని శ్రీ స్వయంభు కాలభైరవ దేవాలయం బ్రహ్మోత్సవాలకు దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖ ని ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్‌రెడ్డి, వజ్రేష్ యాదవ్ దేవాలయ కమిటీతో కలిసి ఆహ్వానించారు. డిసెంబరు 22, 23 తేదీలలో ఆలయ బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కర పత్రాన్ని మంగళవారం పరమేశ్వర్‌రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు మంత్రికి అందచేసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు.కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు కన్నయ్య దేవాలయ కమిటీ సభ్యులు కంచమీద శివయ్య పూజల లక్ష్మణ్ ఈగ సంతోష్ నిదానకవి సుధాకర్ శామీర్పేట్ వినోద్ రెడ్డి ఉపేందర్ పూజల ప్రభాకర్ లింగంపల్లి రామకృష్ణ లు పాల్గొన్నారు.

## సైబర్ సెక్యూరిటీ కీలకమైనది

### ఎస్సారైటీ ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** ప్రస్తుత పోటీ ప్రపంచంలో సైబర్ సెక్యూరిటీ కీలకమైనదని ఎస్సారైటీ ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. మండలంలోని లింగాపురంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం బి.టెక్ ఫైనలియర్ అన్ని బ్రాంచులు వారికీ ఐ.సి.టి అకాడమీ సమన్వయంతో హనీవెల్ సైబర్ సెక్యూరిటీ వారు నిర్వహించిన శిక్షణ తరగతులు అనంతరం కండక్ట్ చేసిన పరీక్షలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు సరిఫికేట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి ఆధ్వర్యంలో అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రస్తుతం ప్రతి ఒక్క రంగంలో సైబర్ సెక్యూరిటీ కీలకమైనదని తెలిపారు. విద్యార్థులు అందుకున్న ఈ సెర్టిఫికెట్లు భవిష్యత్తులో ఉద్యోగ సాధనలో చాల ఉపయోగపడుతాయని అన్నారు. సర్టిఫికెట్లు ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. వెంకటేశ్వర రెడ్డి హెచ్.ఓ.డి ల సమక్షంలో అందజేశారు. చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీర కళ్యాణ్ రెడ్డి ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

# ఆరోపణలు నిరూపించాలని.. వరదకు సవాల్ విసిరిన రాచమల్లు



ప్రొద్దుటూరు, డిసెంబర్ 10 (నిఘా న్యూస్): మాజీ ముఖ్యమంత్రి జగన్, వైసీపీ నాయకులపై రెవిన్యూ సదస్సులలోనూ జగన్ పై దుష్ప్రచారం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రొద్దుటూరు నియోజకవర్గం దొరసాని పల్లె గ్రామంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి సవిత రెవిన్యూ సదస్సులో పాల్గొనడం ఆనందకరమన్నారు. అయితే ఈ సభలో ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హామీలు అమలు చేస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు సంపద సృష్టిస్తున్నారని, యువతకు ఉపాధి, పారిశ్రామిక అభివృద్ధి జరుగుతోందని, పోలవరం, అమరావతి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలపడంతో పాటు జగన్ గతంలో రాజధాని పేరుతో మూడు ముక్కలాట ఆడారని, రాయలసీమ ద్రోహి అని, బటన్ రెడ్డి అని, ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి తాను భూములు ఆక్రమించినట్లు, అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించానని విమర్శించారని వివరించారు. కాగా ఇంచార్జ్ మంత్రి సవిత తెలిపిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మంగళవారం అప్పులు తేవడం, విద్యుత్ బిల్లుల పెంపు, నిత్యావసర ధరల పెంపు, బెల్టు షాపుల ఏర్పాటు, ఫించన్ల తొలగింపు, గ్రామీణ ప్రాంతాల్లో టోల్ గేట్ ల ఏర్పాటు ఇదేనా సంపద సృష్టి అని ప్రశ్నించారు. సంక్షేమ పథకాల అమలు అన్నారు. సామాజిక ఫించన్ల పెంపు తప్పా మేనిఫెస్టోలోని ఏ ఒక్క పథకాల అమలు జరగడం లేదన్నారు. ఉచిత ఇసుక సరైన విధాన రూపకల్పనే జరగడం లేదన్నారు. నిరుద్యోగ భృతి, మహిళలకు నెలకు 1500 రూపాయల నగదు పంపిణీ, 50 సంవత్సరాల ఫించన్, రైతులకు 20వేల పంటసాయం, చేనేత లకు ఉచిత విద్యుత్ ఇంకా అమలే చేయడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో ఈ ఆరు నెలల కాలంలో ఎక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేశారో, ఎన్ని ఉద్యోగాలిచ్చారో తెలపాలన్నారు. కొత్త ఉద్యోగాల మాట అటుంచి వున్న ఉద్యోగస్థులకే జీతాలు అందక ధర్నాలు చేసే దుస్థితి కూటమి ప్రభుత్వ పాలనలో జరిగిందని వివరించారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు అని, దానిని కేంద్రమే పూర్తి చేయాల్సి వుండగా, గతంలో ప్రధాని మోదీ చెప్పిన విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ ప్రాజెక్టును ఏటీఎంలా వాడుకుంటున్నారని విమర్శించారు. కేవలం రాజధాని ప్రాంత పనులు మాత్రమే జరుగుతున్నాయని, అవి కూడా కేవలం కమ్మ కులస్తుల, టిడిపి నాయకుల ఆస్తి విలువ పెంపుకే జరుగుతున్నాయని వివరించారు. కాగా ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత తనపై అసత్య ఆరోపణలు చేస్తున్న వరద నిరూపించాలని సవాల్ విసిరారు. ఆయన ఆరోపణలు నిరూపిస్తే తాను రానున్న ఎన్నికలలో పోటీ చేయనని స్పష్టం చేసారు. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా వున్న సమయంలో చుక్కల భూముల సమస్యలు పరిష్కరించారని, రాష్ట్ర వ్యాప్తంగా రీ సర్వేలు చేయడంతో పాటు ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆర్భాటంగా చేస్తున్న రెవిన్యూ సదస్సులను అసలు ప్రచారమే లేకుండా చేశారని తెలిపారు. జగన్ రాయలసీమ బిడ్డ నని గర్వంగా చెప్పుకుంటారని, చంద్రబాబు ఆ మాట ఎందుకు చెప్పుకోలేరని ప్రశ్నించారు. రాయలసీమకు హైకోర్టును దూరం చేయడం, కడప ఉక్కు పరిశ్రమ పూర్తి చేయలేక పోవడం, కొప్పర్తిని తరలించడమే రాయలసీమకు ద్రోహమని, అవి చేసింది చంద్రబాబే అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, గుర్రం లావణ్య, మన్నె సత్యం, సుబ్బారెడ్డి, భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి, పాతకోట మునివంశీధర్ రెడ్డి, గరిశపాటి లక్ష్మిదేవి, నాగేంద్రారెడ్డి, నాయకులు ద్వార్శల భాస్కర్ రెడ్డి, పోసా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

### ఏఎంసి ఛైర్మన్ తిరుమల



రామడుగు, డిసెంబర్ 10 (నిఘా న్యూస్): రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని గోపాల్ రావు పేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మరిని తిరుమల తిరుపతి ముదిరాజ్ కోరారు. రామడుగు మండలం వెలిచాల గ్రామంలోని కావేరి జిన్నింగ్ మిల్ తోపాటు సీసీఐ కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రెండు కేంద్రాలలోని మ్యాచర్ మిషన్లను పరీక్షించారు. కేంద్రాలలో సమస్యల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు తమ పత్తిని ప్రభుత్వం కేటాయించిన ఎక్కువ రేటుగా సిసిఐకే అమ్మాలని సూచించారు. రైతులకు ఏదైనా సమస్యలు వస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

## ఘనంగా మానవ హక్కుల దినోత్సవం



పలమనేరు, డిసెంబర్ 10 (నిఘా న్యూస్): పలమనేరు పట్టణంలో ఉన్న చైతన్య కాలేజీ నందు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. నేషనల్ హ్యూమన్ రైట్స్, క్రైం కంట్రోల్ ఫోర్స్ పలమనేరు మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ స్థాపకులు మాదేశ్ మాట్లాడుతూ భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్కరికి మనకున్న హక్కుల గురించి ప్రత్యేకంగా తెలుసుకోవాలని అదేవిధంగా హక్కుల ఉల్లంఘన పై ప్రతి ఒక్కరు సంయుక్తంగా పోరాటం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ అడ్వకేట్ ఎల్ భాస్కర్, పలమనేరు మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ ప్రకాష్, నేషనల్ హ్యూమన్ రైట్స్ క్రైమ్ కంట్రోల్ ఫోర్స్ ఛైర్మన్ అండ్ నేషనల్ ప్రెసిడెంట్ ఏ, మాదేష్, నేషనల్ సెక్రెటరీ రాజేష్, రాజారెడ్డి, పలమనేరు ప్రభుత్వ హాస్టల్ వార్డెన్ రాజేష్ సాయికుమార్, ఏపీ స్టేట్ మీడియా ఆఫీసర్ శివకుమార్, కెమెరామెన్ జయచంద్ర, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పండుగ సాయన్న వర్ధంతి



మద్దూర్, డిసెంబర్ 10 (నిఘా న్యూస్): ఉమ్మడి మద్దూరు మండల పరిధిలోని కొత్తపల్లి, మద్దూరు పట్టణ కేంద్రంలో రాబిన్ హుడ్ పండుగ సాయన్న 134 వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ పాలమూరు ముద్దుబిడ్డ పండుగ సాయన్న రజాకారులకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిన వీరుడు, ధనికులను కొట్టి పేదవారికి దానం చేసిన వ్యక్తిని అన్నారు. నెల్లి రాములు మాట్లాడుతూ ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రాణాలకు తెగించి పోరాడిన వీర యోధుడని, స్త్రీలపై జరుగుతున్న అన్యాయాలను అరికట్టడంలో ప్రముఖ పాత్ర వహించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ, ఆశప్ప, విజయ్, నరసింహులు, శ్రీనివాస్,మహిపాల్,చేన్నప్ప,అలీ, రాము, సాయిలు, పొన్నయ్య, సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా సిపిఎం కమిటీ సభ్యులుగా వెంకన్న



హైదరాబాద్, డిసెంబర్ 10 (నిఘా న్యూస్): భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం పార్టీ మేడ్చల్ జిల్లా మూడవ మహాసభలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి మండల పరిధిలోని ప్రగతి నగర్ లో ఈనెల 7, 8 తేదీలలో జరిగాయి. ఈ మహాసభల్లో మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యులుగా సిపిఎం పార్టీ ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జె వెంకన్నను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ సర్కిల్ మేడ్చల్ జిల్లాలో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారానికై పోరాటాలు నిర్వహిస్తానని పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

## సీఎం కప్ పోటీలను ప్రారంభించిన ఛైర్మన్ చంద్రారెడ్డి



నాగారం, డిసెంబర్ 10 (నిఘా న్యూస్): నాగారం పురపాలక సంఘ పరిధిలో సెరినిటీ స్కూల్ గ్రౌండ్ లో మంగళవారం నాగారం మున్సిపల్ ఛైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి సీఎం కప్ - 2024 క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ మెరుగైన జీవితానికి క్రీడలు దోహదపడతాయని పట్టణాల నుంచి ప్రపంచానికి - విజేతలగా తెలంగాణను నెంబర్ వన్ క్రీడా రాష్ట్రంగా పేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ బండారి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ ఎస్.భాస్కర్ రెడ్డి,14వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్,15వ వార్డు కౌన్సిలర్ ఎం వెంకట్ రెడ్డి, 18వ వార్డ్ కౌన్సిలర్ పంగ హరిబాబు, నాగారం కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ ముప్పు శ్రీనివాస్ రెడ్డి, వివిధ స్కూల్ పిల్లలు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మీ సేవ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి

### మీసేవ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఈడీఎం విజయ్ కుమార్



మద్దూర్, డిసెంబర్ 10 (నిఘా న్యూస్): మండల కేంద్రం లో మీ సేవ కేంద్రాలను ఈ డిస్ట్రిక్ మేనేజర్ విజయ్ కుమార్ ఆకస్మికంగా తనికీ చేశారు. మీసేవ సెంటర్స్ లలో అందిస్తున్నటువంటి పలు రకాల సేవలను గురించి ప్రజలకు వివరించారు. ప్రజలకు మరింత మేరుగైన సేవలను అందించాలనే సదుద్దేశం తో గ్రామాల లో కూడా నూతానంగా మీ సేవ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఎక్కడ కేటాయించిన మీ సేవ కేంద్రాలను అక్కడే నడిపించి ప్రజలకు సులభతరమైన సేవలను అందించాలన్నారు. మీసేవ కేంద్రము ఏ గ్రామానికి మంజూరి అయితే అదే గ్రామములో నడిపించాలాన్నారు. మీసేవ కేంద్రంలో కస్టమర్లకు తగిన సౌకర్యాలు కల్పిస్తూ ప్రభుత్వ నిబందలను పాటించాలని ఆదేశించారు. మీసేవ ద్వారా అందిస్తున్న పలు రకాల సర్వీసులు, సేవలకు సంబంధించిన వివరాలను మీసేవ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. మీ సేవ ద్వారా ప్రజలకు సేవల గురించి వివిధ పనుల నిమిత్తం ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కొత్తగా వచ్చే మీసేవ సర్వీస్ లా పై అవగాహనా కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమం లో మీసేవ నిర్వాహకులు కంరోద్దీన్, రాంగోవిందు, ఖాసీం, వెంకటేష్, బాలగంగాధర్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రెసిడెన్షియల్ బాయ్స్ హై స్కూల్లో సీఎం కప్ క్రీడలు



తూప్రాన్, డిసెంబర్ 10 (నిఘా న్యూస్): తెలంగాణ ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా క్రీడాకారుల క్రీడా స్ఫూర్తిని క్రీడా నైపుణ్యాలను వెలికితీసే కార్యక్రమంలో భాగంగా ఉన్నత క్రీడాకారులుగా తీర్చిదిద్ది దేశానికి ఎన్నో పథకాలను తీసుకురావాలి అని ఆకాంక్షతో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ టోర్నమెంట్ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించారు. పోటీలను పురపాలక సంఘం పరిధి లోని రెసిడెన్షియల్ బాయ్స్ హై స్కూల్ యందు మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతికృష్ణ, కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంతేకాకుండా మండలంలోని ఘనపూర్ గ్రామంలోని ఉన్నత పాఠశాలలో ఆర్డీవో జయచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో క్రీడలను నిర్వహించారు. ముఖ్య అతిథిదులుగా తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి, ఎమ్మార్వో విజయలక్ష్మి, ఎంఈఓ సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు మామిండ్ల కృష్ణ, కౌన్సిలర్స్ పల్లెర్ల జ్యోతి రవీందర్ గుప్తా, శ్రీశైలం గౌడ్, మున్సిపల్ మేనేజర్ రఘువరన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నాగరజు గౌడ్, బొల్లు నాగులు తిమ్మాపురం నరసింహులు, శ్రీనివాస్ చారి, విష్ణు కుమార్, హుస్న్ భాయ్, దుర్గం నాగేష్, సిద్ధి రాములు గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# అంబేద్కర్ ను దూషించిన వారిపై పోలీసులకు ఫిర్యాదు

### ఆర్.జీ.కే మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాతకు పాలాభిషేకం



కీసర, డిసెంబర్ 10 (నిఘా న్యూస్): దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని అర్ జి కే కాలనీలో ఉన్న బస్తీ దవాఖానా ప్రక్కన గ్రౌండ్ లో గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద హేళన చేస్తూ,మహానుభావున్ని దూషించిన రాజ్ కుమార్ పై కీసర పోలీస్ స్టేషన్ లో సోమవారం సాయంత్రం మాల సంఘం ఆధ్వర్యంలో ఫిర్యాదు చేయడం జరుగింది. తక్షణమే స్పందించిన సిఐ వెంకటయ్య,ఎస్ ఐ లక్ష్మణ్ లు నిందితున్ని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టినట్లు తెలిపారు. మంగళవారం జాతీయ మాల మహానాడు సంఘం జిల్లా కన్వీనర్ గుజ్జుక పరుశురాం, ఆర్ జి కే కాలనీ మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్,ప్రధాన కార్యదర్శి సానాది సాయిబాబ,కార్యనిర్వాహక అధ్యక్షుడు నాగరాజు, సంఘం పెద్దలు అబ్బులు,సలహాదారులు యాట రాజు, రూపా చంద్రమౌళి ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి,పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు నాగయ్య పల్లి సుజాత శ్రీనివాస్,మంగళాపూరి వెంకటేష్, కాలనీ పెద్దలు దమ్మాయిగూడ పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు పోతరాజు రాములు, కీసర మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు సుదర్శన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కుమార్, ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ నేతలు గొల్లూరి రాజు,మాల సంఘం సభ్యులు కోలాటి రాజు,రాధాకృష్ణ, మనోహర్, గౌతమ్, అప్పారావు, మనోజు, మేకల మహేందర్,అనీల్,బీఎస్ రావు, జనార్ధన్,స్వామి, శంకరయ్య, మదాసి రవి, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు

### బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సాయిభాష



సంగారెడ్డి, డిసెంబర్ 10 (నిఘా న్యూస్): కళాశాలల్లో చదువుతున్న విద్యార్థుల పెండింగ్ స్కాలర్షిప్ వెంటనే చెల్లించాలని విద్యార్థి బిసి సంఘం రాష్ట ఉపాధ్యక్షుడు సాయి భాషా డిమాండ్ చేశారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు వేముల రామకృష్ణ పిలుపు మేరకు ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్షం చేయటం తగదని అన్నారు. పెండింగ్ స్కాలర్షిప్ వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని విద్యార్థులు చదువులు ప్రశ్నర్థకంగా మరాయని ఆవేదన వ్యక్తం చేశారు.పక్క రాష్ట్రాల్లో స్కాలర్షిప్‌లు అధికంగా ఇస్తున్నా తెలంగాణలో కేవలం రూ.5,500 ఇవ్వడం సిగ్గుచేటుని తెలిపారు. గురుకులాల్లో విద్యార్థుల మరణాలు, కాలేజీల్లో పెండింగ్ జీతాలు, అద్దె భవనాల కిరాయిలు వంటి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాల లిడిమాండ్ చేశారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ విద్యార్థుల ఫీజు బకాయిలు రూ.4 వేల కోట్లను వెంటనే చెల్లించాలని, ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీ, ఇంటర్మీడియట్ విద్యార్థులకు పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ అందించి ఆదుకోవాలన్నారు.ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.20 వేల స్కాలర్షిప్స్, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఫీజురీయిం బర్స్మెంట్‌ను 15 వేలకు పెంచాలన్నారు. విదేశీ విద్యార్థులకు రూ.20 లక్షల స్టైపెండ్ మంజూరు చేయాలని పేర్కొన్నారు.బీసీ హాస్టల్స్, గురుకులాలకు సొంత భవనాలు కల్పించాలన్నారు. ఐఐటి, ఐఐఎం కోర్సులకు ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గౌండ్ల ప్రదీప్ గౌడ్, శ్రీ వర్ధన్ గౌడ్, కసినిమని ప్రవీణ్, చింటూ, హరి ప్రసాద్, రోహిత్ గౌడ్ నాని, మ్యడ్ శివ, శ్యామ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రమంత్రిని కలసిన పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

### పలాస సమస్యలపై కేంద్ర రైల్వే మంత్రికి వినతి



శ్రీకాకుళం/న్యూఢిల్లీ, డిసెంబరు 10 (నిఘా న్యూస్): పలాస నియోజకవర్గంలో రైల్వే సమస్యలు పరిష్కరణ దిశగా ఢిల్లీలో సాగిన ఎమ్మెల్యే పర్యటన,కాశీబుగ్గ ఎల్సీ గేటు వద్ద నిలిచిపోయిన రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేయాలని, అలాగే నియోజవర్గంలో పెండింగ్ లో ఉన్న రైల్వే పనులు గురించి ముఖ్యంగా వాణిజ్య కేంద్రమైన పూండి రైల్వే స్టేషన్ లో విశాఖ ఎక్స్ప్రెస్, ప్రశాంతి ఎక్స్ప్రెస్,పూరి తిరుపతి రైలును హాల్టు కల్పించాలని, త్రాగునీరు, మరుగుదొడ్లు, వెయిటింగ్ హాల్, రిజర్వేషన్ కౌంటర్,అండర్ గ్రౌండ్ బ్రిడ్జికి రూఫ్ టాప్ పనులు చేపట్టవలసిందిగా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష విజ్ఞప్తి చేశారు.ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయడు,టీడీపీ సమన్వయకర్త వెంకన్న చౌదరి, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు, వజ్రపుకొత్తూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్ని రమణతో కలసి పలాస ఎమ్మెల్యే మంగళవారం రైల్వే మంత్రిని కలిసి నియోజవర్గంలోని ప్రధాన సమస్యలు వివరించారు. దీనిపై రైల్వే మంత్రి సానుకూలంగా స్పందించి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అమలపాడు మాజీ సర్పంచ్ దున్న షణ్ముఖరావు, చింత నారాయణ తదితరులు ఉన్నారు.

## కేసారంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం



చౌటుప్పల్, డిసెంబర్ 10 (నిఘా న్యూస్): బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు జై కేసారం గ్రామంలో చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజ్ గ్రామ శాఖ నాయకులు తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బాలరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణను అగౌరపరుస్తూ తెలంగాణ తల్లి విగ్రహం రూపు మార్చారు. ఆరు గ్యారంటీలు అమలు పరచడం చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వం బి ఆర్ ఎస్ పై కక్ష పూరితపు చర్యలు చేస్తుంది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న నియంత పోకడా లు నశించాలని నినాదాలు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహం మార్చడం కాదు ప్రజల బతుకులో వెలుగు నింపాలి అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో జై కేసారం సినియర్ యూత్ నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు స్వాధీనం



నారాయణపేట, డిసెంబర్ 10 (నిఘా న్యూస్): నారాయణపేట జిల్లా ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న సమయంలో గోటూరు శివారులో నాలుగు ట్రాక్టర్లను టాస్క్ ఫోర్స్, ధన్వాడ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి నాలుగు ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ రమేష్ తెలిపారు. ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తే, అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## తెలంగాణ తల్లి కాదు కాంగ్రెస్ అభయహస్తం తల్లి

### మాజీ మున్సిపల్ ఛైర్మన్ బొంది రవీందర్ గౌడ్



తూప్రాన్, డిసెంబర్ 10 (నిఘా న్యూస్): తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అభయ హస్తం తల్లిగా మార్చి ప్రారంభించడం సరైనది సరైన పద్ధతి కాదని తెలంగాణ తల్లి విగ్రహం అంటే దేవత రూపం చేతిలో బతుకమ్మ, తలపై కిరీటం, అమ్మవారికి నగలతో అలంకరించిన వైనం. కేసిఆర్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన విగ్రహం అపురూప మైనదని తూప్రాన్ మున్సిపల్ మాజీ ఛైర్మన్ బొంది రవీందర్ గౌడ్ అన్నారు. అంతేకాకుండా తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చి తెలంగాణ ప్రజల మనోభావాలు దెబ్బతీసిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి సంబరాలు జరుపుకోవాలని ఎండగట్టారు. మంగళవారం తూప్రాన్ నర్సాపూర్ ఎక్స్ రోడ్ లో తెలంగాణ తల్లి విగ్రహానికి టిఆర్ఎస్ నాయకుడైన మాజీ మున్సిపల్ ఛైర్మన్ బొంది రవీందర్ గౌడ్ తో పాటు మండల అధ్యక్షుడు బాబుల్ రెడ్డి పూలమాలలు వేసి గౌరవించారు. ఇందులో బిఆర్ఎస్ మాజీ జెడ్పిటిసి సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, కృష్ణారెడ్డి, కిషన్, రమేష్, ఎండి సత్తార్, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**తెలంగాణ ప్రణాళిక కమిషన్ వైస్ ఛైర్మెన్ ప్రజావాణి ఇన్చార్జి డాక్టర్ చిన్నారెడ్డిని తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట కార్యదర్శి టుంగుటూరి రాజేష్ ఖన్నా గంగపుత్ర కలిసి వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీలో పేదలైన గంగపుత్రులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుటకు ప్రభుత్వము నుండి ఆర్థిక సహాయం అందించాలని వినతి పత్రం అందించారు.**

*–హైదరాబాద్, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):*

# వల్లివేడులో రెవెన్యూ సదస్సు

## హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

**చంద్రగిరి, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం వల్లివేడు గ్రామ సచివాలయం వద్ద మంగళవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమంలో పాకాల జడ్పిటిసి నంగా పద్మజా బాబు రెడ్డి,తాసిల్దార్ నిత్యానంద బాబు,ఎంపీడీఓ అరుణ, ఈఓపిఆర్డి శశిరేఖలు హాజరయ్యారు. రెవెన్యూ సదస్సులో పాల్గొనటానికి వల్లివేడు గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకి కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని రైతుల సమస్యల పరిష్కారానికి మీ భూమి-మీ హక్కు రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇది ప్రజలందరి ఆశలు,ఆకాంక్షల మేరకు ఏర్పాటైన ప్రజా ప్రభుత్వమన్నరు. సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడంతో పాటు ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించే బాధ్యత చేపట్టిందని అన్నారు.గత ప్రభుత్వం ప్రజల భూములకు రక్షణ లేకుండా భయభ్రాంతులకు గురి చేసింది అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టును కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండో సంతకంతోనే రద్దు చేసిందని గుర్తు చేశారు. మీ భూమి-మీ హక్కు నినాదంతో భూములకు రక్షణ కల్పించేలా ల్యాండ్ గ్రాబింగ్ (ప్రొహిబిషన్) యాక్ట్-2024ను ప్రవేశపెట్టామని, దీనికి కొనసాగింపుగా ఈ నెల 6వ తేదీ నుంచి వచ్చే నెల 8వ తేదీ వరకు అన్ని



గ్రామాల్లో 33 రోజుల పాటు రెవెన్యూ సదస్సులు నిర్వహించడానికి షెడ్యూల్ తయారు చేసిందన్నారు. రైతులకు భూమితో ఉండే అనుబంధం విడదీయరానిదని, ప్రతీ కుటుంబానికి భూమి అనేది ఒక భరోసా,ఒక ఆస్తి,ఒక భవిష్యత్తు ఆధారమని వివరించారు. ముఖ్యంగా రెవిన్యూ సదస్సు తూతూ మంత్రంగా చెయడం లేదు.ఇప్పుడు ఇచ్చిన వినతులు మూడు నెలల్లో పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటాం.మండల స్థాయిలో రెవిన్యూ సదస్సు వినతులు పరిష్కారం కాకపోతే ఆర్డీవో,జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యేవిధంగా అధికారుల దృష్టికి తీసుకువెళ్తాం. గత వైసీపీ ప్రభుత్వంలో ఎన్నడూ లేనట్టుగా సృష్టించిన భూ సమస్యల పరిష్కారానికి గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ తలపెట్టారని,దానికి అనుగుణంగా గ్రామాలలో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యలపై బాధితులు ప్రభుత్వం చుట్టూ తిరగడం కాదని, ప్రభుత్వమే (అధికారులు) ప్రజల వద్దకు వచ్చి సమస్య పరిష్కరించాలనేది రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశమని చెప్పారు.రైతు సమస్యలు,భూ కొలతల్లో తేడాలు, సర్వే నెంబర్లలో మార్పులు,వారసత్వం పేర్ల నమోదు,సరిహద్దు సమస్య,భూ విస్తీర్ణంలో తేడాలు,రీసర్వే రికార్డుల్లో నమోదైన తప్పులు,కబ్జాలతో ప్రజలు కోల్పోయిన భూములు,అసైన్డ్,చుక్కల భూముల పరాధీనం వంటి వాటిపై వినతులు తీసుకుని పరిష్కారం చూపుతారని వివరించారు.గత ప్రభుత్వం అహంకారంతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బొమ్మలు ముద్రించుకుని ఆనందం పొందాలని చూసిన గత పాలకులు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే పాసు పుస్తకాలను రద్దు చేసి,కూటమి ప్రభుత్వం రాజముద్రతో ముద్రించిన కొత్త పాసు పుస్తకాలు ఇచ్చే ప్రక్రియకు ఇప్పటికే శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం, గత ప్రభుత్వం ల్యాండ్ టైటిల్ యాక్ట్ లో సుమారు లక్ష 14 వేల ఎకరాల ప్రజల భూమిని గత ప్రభుత్వం లోని ఎమ్మెల్యేలు,మంత్రులు ఫ్రీ హోల్డ్ లాండ్స్ పేరుతో అమ్ముకోవడం జరిగిందని తెలిపారు.వాటి విలువ సుమారు 20 వేల కోట్లు అని పేర్కన్నరు.గత ప్రభుత్వం హయాంలో భూ సర్వే పేరుతో రాళ్ళు నాటడానికి సుమారు 500 కోట్ల ప్రజాధనాన్ని ఖర్చు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే, గ్రామస్తుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ విజయసింహ రెడ్డి,ప్రకాష్,సతీష్ రెడ్డి, శివారెడ్డి, అమర్నాథ్ రెడ్డి, చంద్రబాబు, మధు,వి.వి.చౌదరి,విజయలక్ష్మి,రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



**మొవ్వ, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** సిపిఎం పార్టీ కృష్ణాజిల్లా మహాసభలు జయప్రదం చేయండి సిపిఎం పార్టీ కృష్ణాజిల్లా మహాసభలు డిసెంబర్ 15 నుండి ప్రజా ఉద్యమాల పోరాట గడ్డ చల్లపల్లిలో జరుగుచున్నాయి. ఈ మహాసభల సందర్భంగా 15వ తేదీన మధ్యాహ్నం రెండు గంటలు చల్లపల్లి అమరవీరుల స్థూపం నుండి భారీ ర్యాలీ అనంతరం చల్లపల్లి సెంటర్లో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మొవ్వ మండల మండల కార్యదర్శి శీలం నారాయణరావు మొవ్వ లో పత్రికా ప్రకటన విడుదల చేశారు. 15న జరిగే బహిరంగ సభలో పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు కామ్రేడు సుంకర పుణ్యవతి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ సిహెచ్ బాబురావు, వి.ఉమామహేశ్వర, వై.వెంకటేశ్వర్లు, పార్టీ జిల్లా కార్యదర్శి వై.నరసింహారావు, కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి మాగంటి హరిబాబు, సిఐటియు జిల్లా కార్యదర్శి మాదాల వెంకటేశ్వరావు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు చేబ్రోలు బసపూర్ణ, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నారాయణరావు, యద్దనపూడి మధు తదితరులు హాజరవుతారని వివరించారు.

## క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కప్

### ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి




**నిజాంపేట్, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ లో ప్రతిభ ఉన్న వెలుగులోకి రాని అనేక మంది క్రీడాకారులు ఉన్నారని అలాంటి వారిని క్రీడల్లో ప్రోత్సహించేందుకు సీఎం కప్పు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో సీఎం కప్ క్రీడలను ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి ఎంఈఓ రాములు ఉపాధ్యాయులు, పీటి విఠల్ నాయక్ తో కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రామీణ ప్రాంతాల్లో అనేక మంది క్రీడాకారులు ఎన్నో క్రీడల్లో రాణిచ్చేందుకు ఉత్సాహంగా ఉన్నారని పేర్కొన్నారు. మండల స్థాయి క్రీడల్లో పాల్గొన్న మూడు పంచాయతీల నుండి హాజరైన నాగదర్ ర్యాలమడుగు నిజాంపేట్ వాలీబాల్ కబడి పోటీలో నిజాంపేట్ విద్యార్థులు సత్తా చాటారు. విద్యార్థులు అన్ని రంగాలలో రాణించి ప్రస్తుత పోటీ ప్రపంచంలో పట్టణాల్లో కూడా క్రీడాకారులతో సమానంగా గ్రామీణ క్రీడాకారులు అన్ని రంగాల్లో రాణిస్తూ తమ ప్రతిభను కనబరుస్తున్నారని అలాంటివారికి సరైన గుర్తింపు లేక అవకాశాలు రాక వెలుగులోకి రాలేక పోతున్నారని అన్నారు. ప్రతిభ ఉండి వెలుగులోకి రాని వారిని గుర్తించి క్రీడాల్లో ప్రోత్సహించేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రాష్ట్రవ్యాప్తంగా సీఎం కప్ 2024 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పంచాయతీ సెక్రెటరీ లక్ష్మణ్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## భూ తగాదాల పరిష్కారానికే సదస్సులు

### పలమనేరు ఆర్డీఓ భవాని




**పెద్ద పంజాణి, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** మండల వ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యల సత్వర పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది అని ఆర్డీవో భవాని అన్నారు. డిసెంబర్ 6 నుంచి 8 జనవరి 2025 వరకూ వీటిని నిర్వహిస్తామని అన్నారు.ఈ మేరకు మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా కోగిలేరులో మంగళవారం జరిగిన రెవెన్యూ సదస్సు ఆర్డీఓ భవాని పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ తగాదాలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారని అన్నారు. రెవెన్యూ సదస్సుల్లో వివిధ అర్జీల పరిష్కారాన్ని రోజువారీగా పరిశీలన చేయాలని సూచనలు జారీ చేసి,పరిష్కార చర్యలు తీసుకున్నట్లు బాధితులకు తెలుగులోనే రసీదు,ఇవ్వాలని తెలిపింది. ఈ కార్యక్రమంలో రైతుల నుంచి 107 అర్జీలు వచ్చాయని, అందులో రైతులు సాగు చేసుకుంటున్న భూ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయలేదని,అలాగే ముటేషన్లు, అన్నదమ్ముల భాగ పరిష్కారాలు వంటి సమస్యలను,రైతులు రెవెన్యూ సదస్సులో అర్జీలు అందాయని వీటన్నిటిని పరిష్కరిస్తామని తహసిల్దార్ ప్రసన్నకుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ప్రసన్నకుమార్, సర్పంచ్ రమేష్ బాబు,మాజీ ఎంపీపీ మురళి,మాజీ వీఆర్వో చెంగారెడ్డి, నాయకులు శివన్న రైతులు పాల్గొన్నారు.

## సీతారామ కాలనీ అధ్యక్షునిగా సతీష్ ఎన్నిక



**బాలాపూర్, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీ సీతారామ కాలనీ నూతన అధ్యక్షునిగా సతీష్ జనార్ధన్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా ఏ శ్రీనివాస్, కోశాధికారి టి.వీరభద్ర రావు, ప్రధాన కార్యదర్శిగా వి.రాజ వంశీ కిరణ్, కార్యదర్శిగా కె.గౌతమ్ రావు, కన్వీనర్ గా బి.వెంకటేష్, సభ్యులుగా వి.స్వాతి, టి.ఫణీంద్ర, సలహాదారుగా టీఎస్ రాఘవాచారి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ సభ్యుల సహకారంతో కాలనీ అభివృద్ధికి తన శాయశక్తులా కృషి చేస్తానని అన్నారు.

# హామీలను గాలికి వదిలేసిన రేవంత్ రెడ్డి

**పహాడీ షరీఫ్, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం పేర్లు, విగ్రహాలు మార్చడం పైన పెట్టిన శ్రద్ధ ప్రజా సమస్యలను తీర్చుదామని, అభివృద్ధి వైపు తీసుకెళ్తామని ఆలోచన లేదని జల్పల్లి మున్సిపాలిటీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామెద్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ తల్లీ విగ్రహం మార్పుకి నిరసనగా ఎమ్మెల్యే సబితా రెడ్డి ఆదేశాల మేరకు జల్పల్లి మున్సిపాలిటీ లో తెలంగాణ తల్లీ విగ్రహనికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా షర్ఫుద్దీన్ హామెద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర లో ఇది ఒక్క దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పేర్లు విగ్రహాలను మార్చడం పైన పెట్టిన శ్రద్ధ అభివృద్ధి ప్రజా సమస్యలపై, ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందన్నారు. తెలంగాణ తల్లి తలపైన కిరీటం, చేతిలో బతుకమ్మ లేకుండా చేసి, తెలంగాణలో ఎంతో సాంప్రదాయంగా ఆడపడుచులు జరుపుకునే బతుకమ్మ ఆనవాలు లేకుండా చేసి మహిళల అగౌరవ పరచడమే ఈ ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందన్నారు. ఇప్పుడు ప్రతిష్టించిన విగ్రహం ఉత్త చేతులు చూపిస్తూ హస్తం పార్టీ గుర్తు చూపిస్తూ వచ్చేలా పెట్టుకొని సంబురపడుతున్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడి రైతులకు రెండు లక్షల



రుణమాఫీ, రైతుబందు, కల్యాణ లక్ష్మి తులం బంగారం, ఆరు గ్యారంటీలను అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యంజాల జనార్ధన్, యంజాల అర్జున్, మన్సూర్ అలీ, బర్కత్ అలీ, నగేష్ ముదిరాజ్, సయూద్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# పలమనేరులో డిసెంబర్ 20న మాలల మహాగర్జన

**పలమనేరు, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** డిసెంబర్ 20న పలమనేరు పట్టణంలో జరగనున్న మాలల మహాగర్జనను జయప్రదం చేయాలని అఖిలభారత మాలల సంఘం జేఏసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చంద్ర కుమార్, కత్తి శ్రీనివాసులు, మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అందుకు సంబంధించిన కరపత్రాలను పలమనేర్ టౌన్ లో ఎన్జీవో వద్ద నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ క్రిలేయర్ తీర్పును రద్దు చేయాలని కోరుతూ డిసెంబర్ 20న పలమనేరులో వివి మహల్ సినిమా థియేటర్ పక్కన ఉదయం 11 గంటలకు మహా గర్జన ప్రారంభం అవుతున్నట్లు వారు తెలిపారు. దేశవ్యాప్తంగా మాల మాదిగలు ఐక్యంగా ఉన్న వారిని ఓటు రాజకీయాల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాటకాలు ఆడుతూ వారి స్వలాభాల కోసం విభజన చట్టాన్ని తీసుకొచ్చారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో ఎక్కడ కూడా వర్గీకరణ పేరుతో మాల మాదిగలను విడగొట్టాలనే అంశాలను పొందు పరచలేదన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ నిజమైనా నినాదం మాల మాదిగలు కలిసి ఉండి హక్కుల కోసం, రిజర్వేషన్లను ఇతర కులాల వారు గద్దల్లాగా తన్నుకు పోకూడదనే ఆయన ఆశయాలకు పాలకులు తూట్లు పొడుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం సుప్రీంకోర్టులోవారికి



అనుకూలంగా ఉన్న జడ్జీల ద్వారా తీర్పు ఇప్పించడం చూస్తుంటే మాలల మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉందన్నారు. దేశవ్యాప్తంగా మాలల కంటే మాదిగలు రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగాలు, సంక్షేమ పథకాలు, పదవులు ఎక్కువగా అనుభవిస్తున్నారనే విషయం గణాంకాలు చెప్తున్నాయన్నారు.మాలల సత్తాను కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వాలకి తెలిసే విధంగా గర్జించాలని, అందుకే పలమనేరులో జరగనున్న ఛలో పలమనేరు కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# జనసేనానికి జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఇవ్వాలి

**తిరుపతి, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇప్పుడు భారతదేశానికి అవసరమని మహారాష్ట్రలో జరిగిన బిజెపి నూరు శాతం ఫలితాలే అందుకు అద్దంపడు తున్నాయన్నారు. కావున ప్రధాని, సీఎంలకు ఇచ్చే జెడ్ ప్లస్ కేటగిరి, సెక్యూరిటీ మా పవన్ కు కల్పించాలని. జనసేన పార్టీ తిరుపతి జిల్లా,నగర అధ్యక్షుడు రాజారెడ్డి, బాబ్జి, మధుబాబు, సుమన్ బాబు, మునస్వామి, కిషోర్, హేమంత్ పురుషోత్తం, మణికంఠ, శ్రావణ్,పవన్ కుమార్, వినోద్, రమేష్ రెడ్డి సాయి, సుధాకర్ లు కోరారు. తిరుపతి ప్రెస్ క్లబ్ లో మంగళవారం మీడియా ముందు వీరు మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వ అరాచక పాలనను ప్రశ్నించి రాష్ట్ర ప్రజలను కాపాడే దిశగా ఎన్డీఏ ద్వారా కూటమి పాలనతో విజయం సాధించి దేశానికి ఒక దిక్సూచిలా పవన్ కళ్యాణ్ మహా శక్తిగా ఎదిగారని కొనియాడారు. రాష్ట్రంలో కాకినాడ పోర్ట్ ఇతర పోర్ట్ లలో నెలకొన్న రైస్ స్మగ్లింగ్ మాఫియాను అడ్డుకున్నారని,



సనాతన ధర్మాన్నికాపాడేందుకు, హిందువుల వైపు నిలబడ్డ తమ జనసేనానిని హతమార్చాలని దుష్టశక్తులు ప్రయత్నాలు చేస్తున్నాయని ఆయనను కాపాడేందుకు జనసైనికులం నడుం బిగించామని వెల్లడించారు. పవన్ కళ్యాణ్ ను తాకాలంటే ముందు మా జన సైనికులను దాటి వెళ్లాలని, ఖచ్చితంగా పవన్ కళ్యాణ్ కి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జెడ్ ప్లస్ వివిఐపి సెక్యూరిటీని కల్పించాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం

**మేడ్చల్, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మంగళవారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు అసలైన తెలంగాణ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని, పూడూరు, గుండ్లపొచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గౌడవెల్లి, మండలంలోని రాజబొల్లారం గ్రామాల్లో ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాస్కర్ యాదవ్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తల్లిని మార్చే సంప్రదాయానికి తెర లేపడం బాధాకరం అన్నారు. తెలంగాణ ప్రజలు ఏళ్ల నుండి కొలిచే తెలంగాణ తల్లి విగ్రహ రూపు రేఖలు మార్చి



కాంగ్రెస్ తల్లి విగ్రహ ఏర్పాటు చేయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. రాష్ట్ర ప్రజల మనోభావాలు దెబ్బతినేలా చేసిన సీఎం రేవంత్ రెడ్డి వెంటనే క్షమాపణలు చెప్పి తెలంగాణ తల్లి రూపు రేఖలు మార్పు పై పునరాలోచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రాజు, గుండ్లపొచ్చంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ మద్దుల లక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు బాబూ యాదవ్, జగన్ రెడ్డి, , గణేష్, మేడ్చల్ సొసైటీ చైర్మన్ రాణదీప్ రెడ్డి, కౌన్సిలర్ గణేష్, మాజీ ఎంపీటీసీ రఘు, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సందీప్ గౌడ్, రఘుపతి రెడ్డి, మహేందర్ ముదిరాజ్, శైలెందర్, తదితరులు పాల్గొన్నారు.



అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తన పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ సుమర్యాదపూర్వకంగా కలిశారు. ఎర్రవెల్లి లోని ఫామ్ హౌస్ కు కాలేరు పద్మతో కలిసి వెళ్లి కేసీఆర్ ను కలిశారు. ఈ సందర్భంగా కేసిఆర్ కాలేరు వెంకటేష్ ను శాలువా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

*-అంబర్ పేట్, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):*

## వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ



**అంబర్ పేట, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** అంబర్ పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బిఆర్ఎస్ నాయకులు వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఎర్రబోలు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మోర శ్రీరాములు ముదిరాజ్, మధుసూదన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, నంగునూరు రమేష్ ,సురేష్ గౌడ్, పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ సభ్యత్వ నమోదు ప్రారంభం




**అబ్దుల్లాపూర్ మెట్, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** పెద్దఅంబర్పేట్ మున్సిపాలిటీ పరిధి కుంట్లూరు శాఖలో సిపిఐ పార్టీ సభ్యత్వ నమోదును మంగళవారం ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీర హరిసింగ్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. పేద , మధ్య తరగతి పక్షాన అనునిత్యం పోరాటాలు నిర్వహిస్తున్న ప్రజాస్వామ్య విప్లవ పార్టీ సిపిఐ పార్టీ అని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి అన్నారు. కుంట్లూరు గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం స్థానిక మున్సిపాలిటీ అధికారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడి పరిష్కారం కోసం ఐక్యతగా సిపిఐ ముందుంటుంది అన్నారు. కుల మతాలకు అతీతంగా భారత సమాజం అభివృద్ధికి కమ్యూనిస్ట్ పార్టీ సభ్యులగా కృషి చేయాలనీ, భారత రాజ్యాంగ రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కుంట్లూరు శాఖ కార్యదర్శి బిక్షం నాయక్, వెంకటేష్, శ్రీను, నాగేష్ లింగస్వామి, మధు, సరిలాల్ నాయక్, శంకర్ నాయక్, నీలా,రాములు, తదితరులు పాల్గొన్నారు.

## విధుల నిర్వహణలో నిర్లక్ష్యం తగదు

### కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి



**గడ్డి అన్నారం, డిసెంబర్ 10(నిఘా న్యూస్):** విధులు సక్రమంగా నిర్వహించకపోతే చర్యలు తప్పవని గడ్డి అన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం డివిజన్ లోని మధురపూడి కాలనీలో జిహెచ్ఎంసి శానిటేషన్ సిబ్బందిని కలిసి మాట్లాడారు. పారిశుద్ధ్య పనులు పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. కాలనీ వాసుల నుంచి తరచూ ఫిర్యాదులు వస్తున్నాయని మండిపడ్డారు. ఎప్పటికప్పుడు చెత్తను శుభ్రం చేస్తూ ఉండాలని, ఫిర్యాదు రాకుండా చూడాలని సూచించారు.

## ధర్మారంలో సీఎం కప్ క్రీడలు ప్రారంభం




**ధర్మపురి, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం నందిమేడారం బాలుర వసతి గృహంలో డిసెంబర్ 11వ,12వ తేదీలలో మండలస్థాయి క్రీడ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ ఒక ప్రకటన తెలిపారు. సీనియర్ పురుషులు,మహిళలు, కబడ్డీ పోటీలో పురుషులు 85 కిలోలు,మహిళలు 75 కిలోలు బరువును మించరాదన్నారు.ఖోఖో లో వయసుకు పరిమితి లేదన్నారు. వాలీ బాల్ పోటీలు పాల్గొని క్రీడాకారులు 01-01- 2007 సంవత్సరం తర్వాత జన్మించి ఉండాలని తెలిపారు. పోటీలో పాల్గొనేవారు ఆధార్ కార్డు తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. డిసెంబర్ 11వ తేదీన బాలురకు,12వ తేదీన బాలికలకు క్రీడ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.క్రీడా పోటీలలో పాల్గొనేవారు ఎన్.శ్రీనివాస్ 9398295492, టి.సౌజన్య 9010635885 నంబర్లలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆరిఫుద్దీన్, ఎంపీ ఓ రమేష్, ఎంఈఓ ఛాయాదేవి, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 100 రూపాయల సభ్యత్వంతో ఐదు లక్షల ప్రయోజనం



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** 100 రూపాయల టిడిపి సభ్యత్వంతో 5లక్షల ప్రయోజనం లభిస్తుందని టిడిపి యువ నాయకులు బచ్చల వీర ప్రతాప్ తెలిపారు. మంగళవారం గోపవరం పంచాయతీ యానాది కాలనీలో, గోపవరం పంచాయతీ ద్వారకా నగర్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తెలుగుదేశంపార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు, కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించి, పార్టీ సభ్యత్వ నమోదులు చేయించారు. 100 రూపాయలతో రెండు సంవత్సరాల సభ్యత్వం తీసుకుంటే ప్రమాద బీమా ఐదు లక్షలు రూపాయలు కుటుంబ సభ్యుల అవసరాల కోసం ప్రమాద బీమా వస్తుందని వివరించారు. టిడిపి సభ్యుల సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు భరోసా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు సుబ్బారావు, సెట్టి కులయ్యప్ప, సుబ్బయ్య, రాముడు, మధు నాయక్, నారాయణ రెడ్డి, డి సుధాకర్ యాదవ్, మార్తల శివారెడ్డి, డిష్ రమణారెడ్డి, ఆర్ సుమంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్ పేట్ లో తెలంగాణ తల్లికి పాలాభిషేకం



**బాలాపూర్, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** తెలంగాణ తల్లి విగ్రహ రూపురేఖలు మార్చినందుకు నిరసనగా రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మహేశ్వం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు బడంగ్ పేట్ కేంద్రంలో కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి ఆధ్వర్యంలో బాలాజీ నగర్ చౌరస్తాలో తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ తల్లి రూపురేఖలు మార్చి సచివాలయం ముందు ఏర్పాటు చేయడం సిగ్గుచేటని అన్నారు. చేతిలో బతుకమ్మలేని తెలంగాణ తల్లినీ ఊహించుకోలేమని అన్నారు. తెలంగాణ తల్లి నెత్తిన కిరీటం మాయం, కడియాలు మాయం, చేతిలో బతుకమ్మ మాయం కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నీ మాయనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్, కార్పొరేటర్లు పెద్దబావి శ్రీనివాస్ రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, నాయకులు భీమిడి జంగారెడ్డి, పెద్దబావి ఆనంద్ రెడ్డి, సంరెడ్డి వెంకట్ రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, ముత్యాల కృష్ణ, గణేష్ ముదిరాజ్, గట్టు మహిపాల్, గణేష్, శ్రీనివాస్, తూఫాన్ రెడ్డి, మహేందర్ రెడ్డి, పవన్, నరేందర్ రెడ్డి, డానియల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ అవసరాలకు ఇసుక రీచ్ లు గుర్తించాలి

### డిస్ట్రిక్ట్ లెవెల్ సాండ్ కమిటీ మీటింగ్ లో

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** ప్రభుత్వ నిర్మాణ, స్థానిక, వాణిజ్య అవసరాలకు ఇసుక రీచ్ లు గుర్తించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. డిస్ట్రిక్ట్ లెవెల్ శ్యాండ్ కమిటీ మీటింగ్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీఓ నెంబర్ 3, టీజీ ఎం.డీ.సీ లక్ష్యం తదితర అంశాలపై సమీక్షించారు. జిల్లాలో ఎన్ని ఇసుక రీచ్ లు ఎన్ని ఉన్నాయో ఆరా తీశారు. ప్రస్తుతం క్యూబిక్ మీటర్ ఇసుకకు రూ.100 ఉండగా, రూ.160 కి పెంచాలని కమిటీ ప్రతిపాదనలు చేశారు. చెక్ డ్యాంల నిర్మాణాలకు ఇబ్బంది కాకుండా ఇసుక తీయాలని ఆదేశించారు. పీ.సీ.బీ ఇతర శాఖల సమన్వయంతో ఇసుక తరలించాలని సూచించారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, మైనింగ్ అధికారి క్రాంతి కుమార్, డీ.ఆర్డీ.ఓ శేషాద్రి, డీ.టీ.ఓ.లక్ష్మణ్, జిల్లా ఇరిగేషన్ అధికారి అమరేందర్ రెడ్డి, సర్వే ఏడీ వినయ్ కుమార్, మిషన్ భగీరథ ఈఈ జానకి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులపై దాడి చేసిన మోహన్ బాబును అరెస్టు చేయాలి

### సాయినగర్ సర్పంచ్ డి.వి.రమణ డిమాండ్

**తిరుపతి రూరల్, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** సమాజంలో నిత్యం జరిగే అనేక సంఘటనలను యదార్థంగా ప్రజలకు ప్రభుత్వాలకు అందించే ప్రజాస్వామ్య రక్షకులైన జర్నలిస్టుల పైన మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం వారి ప్రైవేటు గుండాలు కలిసి విచక్షణారహితంగా దాడి చేయడం క్షమించరాని నేరం.తమ విధినిర్వహణలో భాగంగా వెళ్లిన జర్నలిస్టులను పట్టపగలు నడిరోడ్డు పైన బరితెగించిన ప్రైవేటు గుండాలు దాడి చేయడం కెమెరాలను విరగొట్టడం హత్యా ప్రయత్నం కూడా చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. సమాజాన్ని తీర్చిదిద్దే పవిత్రమైన విద్యాలయమైన ఒక యూనివర్సిటీ ఆవరణంలో ఇలాంటివి జరగడం మంచిది కాదు.ఇందులో ప్రత్యక్షంగా పాల్గొన్న వారిని, ప్రోత్సహించిన వారిని అందరి పైన పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలి. ఈ విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి కూడా తక్షణమే స్పందించాలని ఆయన కోరారు.

# సీఎం కప్ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**చొప్పదండి, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం కృషి చేస్తోంది. గ్రామ స్థాయి నుండి ప్రతిభ ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం సీఎం కప్ పేరుతో క్రీడా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. 2032 లో జరిగే ఒలంపిక్స్ లో పథకమే లక్ష్యంగా క్రీడాకారులను తయారు చేయడానికి సీఎం కప్ ఉపయోగపడుతోంది. రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహించడానికి త్వరలోనే రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. రాష్ట్ర ప్రభుత్వం విద్య, క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థులను, క్రీడాకారులను ప్రోత్సహిస్తుంది. విడతల వారీగా రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. చొప్పదండి నియోజకవర్గంలో ప్రతిభ ఉన్న క్రీడాకారులకు సంపూర్ణ సహాయ సహకారాలను అందజేస్తాం. విద్యార్థులు సీఎం కప్పును సద్వినియోగం చేసుకొని రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు.



ఈ కార్యక్రమంలో కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, గంగాధర మార్కెట్ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, గంగాధర సింగల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, గంగాధర మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎంపీడీవో రామ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల



మనోహర్, నాయకులు దుబ్బాసి బుచ్చయ్య, సత్తు కనుకయ్య, పడాల రాజన్న, బుర్గు గంగన్న,జాగిరపు శ్రీనివాసరెడ్డి, రోమాల రమేష్ ,గునుకొండ బాబు, గుజ్జుల బాపురెడ్డి, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, గంగాధర సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తల్లిని.. గౌరవంగా గాంధీభవన్ కు పంపిస్తాం

### సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**సంగారెడ్డి, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తోందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ శ్రేణులు సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారని ఆయన వెల్లడించారు. తెలంగాణ తల్లిని ఎవరూ చెరపలేరు. తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చడానికి చేసిన ప్రయత్నాలు ప్రజల గుండెల్లో ఉన్న తెలంగాణ తల్లి ప్రతిష్టను చెరిపివేయలేవని చింతా ప్రభాకర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలన రాక్షసానికి తారసపడితే ఆ విధానం అంతం కాక తప్పదని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ తల్లి విగ్రహ ఆవిష్కరణపై విమర్శలు 2015, జూన్ 2న అప్పటి మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా సంగారెడ్డి కలెక్టరేట్‌లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని అధికారికంగా ఆవిష్కరించారని తెలిపారు. అయితే ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో కాంగ్రెస్ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎన్నికల గిమ్మిక్కుగా వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయం ఖాయం ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్ విజయం ఖాయమని ప్రభాకర్ ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణ తల్లి విగ్రహానికి సరైన గౌరవం కల్పించి గాంధీ భవన్‌కు పంపుతామని పేర్కొన్నారు. వ్యతిరేక వైఖరిపై బిఆర్ఎస్ నేతల విమర్శలు బిఆర్ఎస్ నేతలు కాసాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర చిహ్నాలు పేర్లు మార్చడం ద్వారా కేసీఆర్ చేసిన కృషిని కాంగ్రెస్ పార్టీ చెరిపివేయలేదని పేర్కొన్నారు. రైతు రుణమాఫీ వంటి హామీలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్, ప్రజల దృష్టిని మళ్లించేందుకు



ప్రయత్నిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ సంస్కృతిని కాపాడే బిఆర్ఎస్ మామిళ్ల రాజేందర్ మాట్లాడుతూ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ తల్లి విగ్రహ రూప కల్పనకు పండితులు, కవులు, మేధావుల సలహాలు తీసుకున్నారని, భవిష్యత్ తరాలకు ఆ విగ్రహం తల్లి దేవతలా నిలిచిపోతుందని వివరించారు. కార్యక్రమంలో జైపాల్ రెడ్డి, విజయేందర్ రెడ్డి, మందుల వరలక్ష్మి, మాజీ జెడ్పిటిసి కొండల్ రెడ్డి, డాక్టర్ శ్రీహరి, మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పాలన వైఫల్యాలను ఎండగడుతూ, బిఆర్ఎస్ విజయాన్ని సునిశ్చితం చేయడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు.

## కవులను సన్మానించిన కురుమ సంఘం



**వరంగల్, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** తెలంగాణ ఉద్యమకారులు, కవులు, కళాకారులని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడం గర్వకారణం అని తెలంగాణ రాష్ట్ర కురుమ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ దయ్యాల శ్రీనివాస్ కురుమ అన్నారు. సచివాలయంలో పాశం యాదగిరి, ఎక్కా యాదగిరి రావుకు ఫ్యూచర్ సిటీలో 300 గజాల ఇంటి స్థలంతో రూ.కోటి నగదు, తామర పత్రం అందిస్తామని సీఎం ప్రకటించడం హర్షణీయ మన్నారు. ఈ సందర్భంగా మంగళవారం రోజున గన్ పార్క్ దగ్గర పాశం యాదగిరి, ఎక్కా యాదగిరి రావుకు మోటికే చంద్రశేఖర్, పలువురు ఉద్యమకారులు, పుష్పగుచ్ఛం శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కడకంచి వెంకటేష్, కౌడే సమ్మయ్య, మోటికే చంద్రశేఖర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల విధులపై విద్యార్థులకు అవగాహన

**రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** పోలీస్ డే కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో విద్యార్థిని విద్యార్థులకు ఆయుధాలు పని తీరు, డిజాస్టర్ రెస్పాన్స్ టీం,బీడీ టీమ్,పోలీస్ స్టేషన్ పని తీరు, ట్రాఫిక్ నియంత్రణ, షీ టీం పని తీరు,పోలీస్ శాఖలో వినియోగిస్తున్న కమ్యూనికేషన్, ఫ్రింగర్ ప్రింట్, ఐటీ సెల్, సైబర్,గంజాయి నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, అల్లర్లు జరిగిన సందర్భంల్లో వినియెగించే వాహనాలకు సంబంధించిన వివిధ స్టాల్స్ ఏర్పాటు చేసి అవగహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్.పి,పోలీస్ స్బింది విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## విలీన గ్రామాల అభివృద్ధికి కృషి


### అమీన్పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల



**అమీన్ పూర్, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** ఇటీవల అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోకి విలీనమైన గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికా బద్ధంగా నిధులు కేటాయించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని గండిగూడెం గ్రామంలో మాజీ సర్పంచ్ భాస్కర్ గౌడ్ తో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామ పరిధిలో నెలకొన్న సమస్యలను స్వయంగా పరిశీలించారు. ప్రధానంగా సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారుచేసి, నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఇతర సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబాన్ రెడ్డీ, రాములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులను ఆదుకోవాలి

### పథకాలు ప్రయోజనాలు అందడం లేదని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు



**కరీంనగర్, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లా దళిత బహుజన లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులకు అందవలసిన పథకాలు, ప్రయోజనాలు అందడం లేదని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం ద్వారా 6నెలలుగా ఎలాంటి ప్రయోజనాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. లేబర్ అధికారుల దృష్టికి తీసుకెళితే మా వద్ద ఏమీ లేదని తెలిపారు అన్నారు. వలస వచ్చి ఇటుక బట్టీలలో పని చేస్తున్న కార్మికులకు ఇటుక బట్టీల యజమానులు ఎలాంటి ఇన్సూరెన్సులు చేయించడం లేదని తెలిపారు. కార్మికుల పిల్లలకు విద్య, వైద్యం, నాణ్యమైన ఆహారం, ఉండడానికి ఇల్లు, మరుగుదొడ్లు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా కలెక్టర్ చొరవ తీసుకొని అధికారులను ఆదేశించాలని కోరారు. ఇటుక బట్టి యజమానులు ఇటుక బట్టిలలో పనిచేసే కార్మికుల వేతనాలు ఎంత ఇస్తున్నారు. అని రాతపూర్వకంగా లేబర్ అధికారులకు ఇవ్వాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు,ఇతరత్ర కార్మికులకు న్యాయం చేయాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అలువల ప్రశాంత్, కార్యనిర్వహక అధ్యక్షులు క్రాంతి కుమార్, విజయ్, వెంకటేష్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి హామీ నెరవేరుస్తున్నాం.. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**రామడుగు, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు అండగా ఉన్నాయని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. రామడుగు మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించి 20 మంది లబ్ధిదారులకు 20 లక్షల 2320 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులను, 70 మంది లబ్ధిదారులకు 1753,500 విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ పాలన ఏర్పాటైన తర్వాత రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందన్నారు. గత సంవత్సరం క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసి అన్ని హామీలను అమలు చేస్తూ వస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రామడుగు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జవ్వాజి హరీష్, మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మరవేణి తిరుమల తిరుపతి ముదిరాజ్, తహసిల్దార్ వెంకటలక్ష్మి, ఎంపీడీవో రాజేశ్వరి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పుల అంజనీ ప్రసాద్, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల శ్రీనివాస గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి కాడే శంకర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పిండి సత్యం, డైరెక్టర్ మేకల స్వామి,



సీనియర్ నాయకులు కర్ణ శ్రీను,బాలా గౌడ్, రాజలింగు, పోచయ్య, మాణిక్యం, బాబు, బాపు రాజ్, వీరయ్య, అంజయ్య, సత్యం, శంకర్, పూరేల్ల భరత్, భువన్ కుమార్, జవ్వాజి అజయ్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు కోసం ఊటూర్ లో రాస్తారోకో

### నిలిచిన ఇసుక లోడింగ్: పత్తా లేని అధికారులు



**కరీంనగర్, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలో ఇసుక అక్రమ రవాణాపై ఊటూరు గ్రామస్తులు కన్నెర్ర జేశారు. ఊటూరు క్వారీ నుంచి పెద్ద ఎత్తున ఓవర్ లోడింగ్ తో ఇసుక అక్రమ రవాణా వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండిపడటమే కాకుండా రోడ్లు దెబ్బతింటున్నా యంటూ గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. సోమవారం నుంచి చేపట్టిన ఈ ఆందోళన మంగళవారం కొనసాగింది. దీంతో ఇసుక లారీల రాకపోకలు స్తంభించింపోయాయి. ఊటూరు-పచ్చునూరు గ్రామాల మధ్య వందలాది ఓవర్ లోడ్ తో ఉన్న లారీలతో పాటు లోడింగ్ కోసం వెళ్లే లారీలు, టిప్పర్లు, ట్రాక్టర్లు రోడ్డుపై నిలిచిపోయాయి. ఇసుక అక్రమ రవాణాకు గురించి ముఖ్యంగా అధిక లోడ్ తో జరుగుతున్న ఇసుక రవాణ గురించి పలుమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వచ్చినా ఎవరూ పట్టించుకోకపోవడం తో ఊటూరు, పచ్చునూరు గ్రామాల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం నుంచి చేపట్టిన ఆందోళన గురించి సమాచారం ఉన్నప్పటికీ పోలీసులు, రెవెన్యూ అధికారులుగాని, మైనింగ్ అధికారులు గాని ఇప్పటి వరకు ఇటు వైపు రాకపోవడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇసుక మాఫియాదారుల నుంచి మామూళ్ల పుచ్చుకోవడం వల్లనే వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదనే అనుమానాలను ఆ గ్రామాల ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణా, ఓవర్ లోడింగ్ వల్ల ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతున్నా, ఓవర్ లోడింగ్ తో వెళ్లే భారీ వాహనాల వల్ల రోడ్లు దెబ్బతిని ఇబ్బందులకు గురవుతున్నా పట్టించుకోరా అని అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికైనా ఇసుక అక్రమ రవాణాను ను అరికట్టేందుకు సంబంధితశాఖల అధికారులు వెంటనే కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, అలాగే ఓవర్ లోడింగ్ ను నియంత్రించా లని, తనిఖీలు ముమ్మరం చేయాలని ఊటూరు, పచ్చునూరు గ్రామాల ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో తమ ఆందోళనను తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు.

## తెలుగు భాషపై కవి సమ్మేళనం



**తిరుపతి, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** మార్కాపురం మండల కేంద్రంలో ఆదరణ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గొట్టేముక్కల చెన్నకేశవులు ఆధ్వర్యంలో నిర్వహింపబడిన కవిసమ్మేళనంలో హైదరాబాద్ తెలంగాణ హైకోర్టు సీనియర్ సూపరింటెండెంట్ పి వి పి అంజనీ కుమారి, అంతర్జాతీయ మోటివేషనల్ స్పీకర్ ట్యాగ్ లైన్ కింగ్ ఆలపాటి, రంగిశెట్టి రమేష్, తెనాలి వేటపాలెం ఎంజేపీ గురుకుల విద్యాలయం ప్రిన్సిపాల్ డాక్టర్.సి.నారాయణ స్వామి, ధనాసి ఉషారాణి, బృంద,వెంకటేశ్వర రావు తదితరులు ఇందు పాల్గొనడం జరిగింది. తరువాత తెలుగు వైభవాన్ని గురించి, తెలుగు భాషా ఔచిత్యా న్ని గురించి తెలుగు శతాధిక కవులలో తిరుపతి వాసి అయిన గుండ్లూరు సుబ్రహ్మణ్యం మన పంచ కట్టు తలకు రుమాలు కట్టుట నడుము కట్టు ఈ కట్టులపై తెలుగువాడు అనే అంశమును రచించి తన కవితా గానమును పాట రూపంలో రాగస్థాయిలో వినిపించగా అతనికి తెలుగు తేజం అవార్డుస్తూ రంగిశెట్టి రమేష్, నీ గొంతు గద్దర్ తలపిస్తుందని, నీ పాటకు తగ్గ నీవు నటిస్తే ఈ స్టేజి నీకు సరిపోదని పోల్చుతూ మెమెంటో శాలువతో ప్రశంసా పత్రం ఇస్తూ నీ కవితతో తెలుగు వారికి విలువ కట్టలేని ఘనత కట్టపెట్టావని సత్కరించారు.

## మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతూనే ఉంది

**విశాఖపట్నం, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** ఇప్పటికీ మానవ హక్కుల ఉల్లంఘనలు అనేక చోట్ల జరుగుతూనే ఉన్నాయని దామోదర్ సంజీవయ్య మాజీ ఉప కులపతి ప్రొఫెసర్ వై.సత్యనారాయణ అన్నారు. మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యాంప్రసాద్ ఆధ్వర్యంలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం వేడుకలు జరిగాయి.విశాఖలో అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో జరిగిన వేడుకల్లో పలువురు ప్రముఖులు పాల్గొని మానవ హక్కుల గురించి వివరించారు.

# రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయించండి

### మంత్రి కోమటిరెడ్డిని కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్



**పటాన్ చెరు, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** పటాన్చెరు నియోజకవర్గంలో రహదారులను విస్తరించడంతో పాటు, మరమ్మత్తు పనులకు నిధులు కేటాయించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి ని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. మంగళవారం బంజారాహిల్స్ లోని మంత్రి నివాసంలో కలిసి, వివిధ అంశాలపై చర్చించారు. ప్రధానంగా నియోజకవర్గంలోని ప్రజలు ఎదుర్కొంటున్న పలు రోడ్ల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో ప్రతిష్టాత్మకమైన పరిశ్రమలు ఉండటంతో పాటు ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉండటంతో రోడ్లు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. దీంతో వివిధ కాలనీల ప్రజలు, ఈ ప్రాంతంలో ఉన్న ఇంజనీరింగ్ చదివే విద్యార్థులు నిత్యం ప్రమాదాలబారిన పడుతున్నారని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా పటాన్ చెరు నుంచి శంకర్ పల్లి వరకు ఉన్న డబుల్ లైన్ రోడ్డును నాలుగు లైన్లుగా విస్తరించాలని కోరారు. ఇందుకోసం 84 కోట్ల రూపాయలు కేటాయించాలని, పటాన్చెరు నుండి ఇంద్రేశం, పెద్ద కంజర్ల మీదుగా బేగంపేట వరకు రహదారి విస్తరణకు 56 కోట్ల రూపాయల నిధులు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థన పట్ల సానుకూలంగా స్పందించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. అతి త్వరలో రహదారుల అభివృద్ధి మరమ్మతులకు నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం రోడ్ల మరమ్మత్తులు, విస్తరణ విషయంలో ప్రత్యేక ప్రణాళికతో ముందుకు పోతుందని మంత్రి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.

# గంజాయి సేవిస్తున్న ముగ్గురి అరెస్ట్




**దమ్మపేట, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** దమ్మపేట మండలం పార్కలగండి గ్రామంలో నిర్మానుష్య ప్రాంతంలో గంజాయి సేవిస్తున్న ఓ ముగ్గురిని పోలీసులు చాకచక్యంగా పట్టుకొని పట్టుకుని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించారు. మండలానికి చెందిన సాయి కృష్ణ, ఆనంద్, కిషోర్ అనే ముగ్గురు నిషేధిత గంజాయికి బానిసలుగా మారి దొంకరాయి అనే గ్రామం వెళ్లి అక్కడ గంజాయి కొనుక్కొని వచ్చి సేవిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. వారి వద్ద నుండి 800 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ బహిరంగ మార్కెట్లో 25 వేల వరకు ఉంటుందని, ఈ కేసుకు సంబంధించి మరి కొంతమందిని అరెస్టు చేయవలసి ఉందని పూర్తి దర్యాప్తు చేసి నిందితులందరినీ అరెస్టు చేస్తామని సీఐ కరుణాకర్, ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి అన్నారు.

# మానవ హక్కుల ఉల్లంఘనలపై అవగాహన సదస్సు




**బాపులపాడు, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** బాపులపాడు మండలం జిల్లా పరిషత్ హై స్కూల్ రేమల్లి నందు మంగళవారం నాడు ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం హెచ్ఎం ఎన్ లోదర్వాల్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు లోథర్ పాల్ మాట్లాడుతూ ప్రపంచంలో ప్రతి ఒక్క వ్యక్తికి మానవ హక్కులు కలిగి ఉంటారని హక్కులను పొందుతూ,బాధ్యతగా మెలిగి మంచి విద్యార్థులుగా రాణించాలని ఆకాంక్షించారు. సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు దారపురెడ్డి భాస్కర్ రావు మాట్లాడితే అమెరికాలో మార్టిన్ లూథర్ కింగ్ హక్కుల కోసం పోరాడగా, దక్షిణాఫ్రికా నల్లజాతి పౌర హక్కుల కోసం పోరాడిన నెల్సన్ మండేలా కృషి చేశారని తెలిపారు. మరో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు వెలమర్తి రవిబాబు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నప్పటి నుంచి హక్కుల గురించి తెలుసుకోవాలని రెండో ప్రపంచ యుద్ధ సమయం జరిగిన తర్వాత ప్రపంచ శాంతి కోసం ఏర్పడిన ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ ప్రపంచ మానవ హక్కుల కమిషన్ ఏర్పాటు చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి గణిత ఉపాధ్యాయురాలు కేవీ కుమారి, హిందీ ఉపాధ్యాయులు జే పద్మ, తెలుగు ఉపాధ్యాయులు దివి పార్థసారథి, జీవ శాస్త్ర ఉపాధ్యాయులు బి రాజశేఖర్,వ్యాయామ ఉపాధ్యాయుడు డి వెంకటేశ్వర తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో ఉచిత వైద్య శిబిరం




**యాదగిరిగుట్ట, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** యాదగిరిగుట్టలోని ట్రస్ట్ ఆసుపత్రిలో ప్రముఖ ఫిజీషియన్ డాక్టర్ బలరాం నేతృత్వంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఈ అవకాశాన్ని వినియోగించుకుని లబ్ది పొందారు. కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ భాను ప్రసాద్,సిస్టర్ ఉమా, రూప, మానస, మనీ కృష్ణ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణాపై అవగాహన సదస్సు

**వరంగల్, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** రంగసాయిపేటలోని ప్రభుత్వ హైస్కూల్లో మంగళవారం మానవ అక్రమ రవాణా పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆంటీ ఉమెన్స్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో రంగసాయిపేట హైస్కూల్లో బాలబాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ వసుధ వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఇన్స్పెక్టర్ పి.వెంకన్న అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ భాగ్యలక్ష్మి కానిస్టేబుల్ రామారావు పోలీస్ బాలల పరిరక్షణ విభాగం జిల్లా కోఆర్డినేటర్ పావని మహిళా సాధికారిక కేంద్రం వరంగల్ జిల్లా కోఆర్డినేటర్ క్రాంతి, రెడ్ అలర్ట్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ మై ఛాయిస్ ఫౌండేషన్ మెంబర్స్ ఎన్జీవోస్ మెంబరూ ప్రభాకర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణారెడ్డి స్థానిక పెద్దలు దామర కొండ కరుణాకర్ ఈ కార్యక్రమంలో పాల్గొన వారిలో ఉన్నారు. జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ వసుధ మాట్లాడుతూ పిల్లలు 10 నుండి 19 సంవత్సరాల మధ్య వయసు చాలా కీలకమని ఈ దశలోనే ప్రలోభాలకు గురై ఇతరుల చేతుల్లో మోసపోయే



అవకాశం ఉంది. గనుక అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. అలాగే ఈ దశలోనే వ్యసనాలకు మరియు ఇతర చెడు అలవాట్లకు గురై ప్రమాదం ఉంది కాబట్టి ఈ 10 నుంచి 19 సంవత్సరాల దశ లో గల బాల బాలికలు చాలా అప్రమత్తంగా ఉండాలని ఎవరిని అధికంగా నమ్మకుండా ముందుకు సాగాలని కోరనైనది. పోలీస్ కమిషనరేట్ ఇన్స్పెక్టర్ పి.వెంకన్న మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా ఒక హీనమైన చర్యని ఈ విషయంలో పిల్లలు అతి జాగ్రత్తగా ఉండాలని ఈ పిల్లల విషయంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు స్థానిక పెద్దలు అందరు కూడా పిల్లలపై జాగ్రత్త వహించే విధంగా ఉండాలని కోరారు. ఏవైనా ఇబ్బందులు కలిగినచో వరంగల్ జిల్లా టోల్ ఫ్రీ నెంబర్ కాల్ చేసి సమాచారం అందించాలని పిలుపునిచ్చారు టోల్ ఫ్రీ నెంబర్ 10 9810019 30. నెంబర్లకు కాల్ చేసి సమాచారం అందించగలరని మీరు అందించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచి నేరస్తులను పట్టుకుని వారిని సరైన దారిలో మలుచుట కోసం ఎన్జీవోస్ ఆర్గనైజేషన్తో అన్ని విభాగాలు కలిసి నేర రహిత జిల్లాగా వరంగల్ జిల్లాను తెలంగాణ రాష్ట్రాన్ని మొత్తాన్ని తేవడానికి మనందరి సహాయ సహకారాలు ఉండాలని కోరారు.

# కూటమి నాయకత్వంలోనే పంచాయతీల అభివృద్ధి

### వైసిపి హయాంలో అభివృద్ధి అంటే ఏమిటో తెలియకుండా పోయిందన్న సర్పంచులు



**రామచంద్రాపురం, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** గత వైసిపి పాలనలో అభివృద్ధి ఎరుగని పంచాయతీలు కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీలను అభివృద్ధి పదంలో నడిపించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. అందులో భాగంగా చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని రామచంద్రాపురం మండలానికి 4 నూతన ట్రాక్టర్లను మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సహకారంతో స్వచ్ఛభారత్ మిషన్ అనే పథకం ద్వారా నూతన ట్రాక్టర్లను రాష్ట్రానికి అందించడం జరిగింది. నూతన ట్రాక్టర్లను స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా పంచాయతీ నాయకులకు, కార్యదర్శులకు అందించడం జరిగింది. గత వైసిపి ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలలో పంచాయతీలలో నిధులు లేక తీవ్ర ఇబ్బంది పడ్డారని కనీసం మరమ్మత్తులు నోచుకోలేక ట్రాక్టర్ ల ను మూలన పడేసారన్నారు. ఐతే కూటమీ ప్రభుత్వం వచ్చిన వెంటనే సెరవేగంగా పంచాయతీలకు నిధులు మంజూరు చేస్తూ కొత్త ట్రాక్టర్ ల ను అందించిందనీ పంచాయతీల అభివృద్ధికి అన్ని రకాలుగా తోడ్పాటునందిస్తుందని అన్నారు. దీనితో సర్పంచులు ప్రభుత్వానికి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.. నాయకులకు,కార్యదర్శులకు అందించడం జరిగింది. గత వైసిపి ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలలో పంచాయతీలలో నిధులు లేక తీవ్ర ఇబ్బంది పడ్డారని కనీసం మరమ్మత్తులు నోచుకోలేక ట్రాక్టర్ల ను మూలన పడేసారన్నారు. ఐతే కూటమీ ప్రభుత్వం వచ్చిన వెంటనే సెరవేగంగా పంచాయతీలకు నిధులు మంజూరు చేస్తూ కొత్త ట్రాక్టర్ల ను అందించిందనీ పంచాయతీల అభివృద్ధికి అన్ని రకాలుగా తోడ్పాటునందిస్తుందని అన్నారు. దీనితో సర్పంచులు ప్రభుత్వానికి, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ఆనవాళ్లను ఎవ్వరూ చెరపలేరు



**బాలాపూర్, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలు మార్చినంత మాత్రాన తెలంగాణలో కేసీఆర్ ఆనవాళు చెరగవని మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలు మర్చినందుకు నిరసనగా బీ ఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మీర్పేట్ కార్పొరేషన్ బీఆర్ యస్ పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ తల్లి విగ్రహానికి జరిగిన పాలాభిషేకం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెక్రటేరియట్ లో కొత్త తెలంగాణ తల్లి విగ్రహం రూపాన్ని మార్చడంపై ప్రభుత్వం దగ్గర సమాధానం లేదని, ఈ విగ్రహాన్ని తెలంగాణ ఉద్యమంలో కేసిఆర్ మేధావులు, ఉద్యమకారులందరితో కలిసి చర్చించి తయారు చేయించిన విగ్రహం అని అన్నారు. ప్రభుత్వం కేసీఆర్ నమూనాలను చెరిపేసే ప్రయత్నం చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర చిహ్నంలో మార్పులు చేయడం, తెలంగాణ ఆడపడుచుల గౌరవం బతుకమ్మని, ఈరోజు చేరిపివేయడం, బతుకమ్మ చీరలను మాయం చేయడం మచ్చుకు కొన్ని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆ రోజు కేసీఆర్ ఉద్యమం చేస్తున్నపుడు తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అన్న నినాదం నిన్న ఫలప్రదం అయిన రోజని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, కార్పొరేటర్లు, కో అప్షన్ సభ్యులు బీ ఆర్ యస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ యస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులు, అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# సీఎం కప్ క్రీడలతో.. గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను ప్రపంచానికి చాటాలి



**బోయినపల్లి, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం నర్సింగాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడ పోటీలను మంగళవారం ప్రారంభించారు ఈ కార్యక్రమానికి జెడ్పీ సీఈవో ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నృత్యాలు చేసి పలువురిని అలరించారు. అనంతరం వాలీబాల్ ఆటతో ప్రారంభించారు. ఈ సందర్భంగా బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్ క్రీడాకారులకు టీ షర్టులను పంపిణీ చేశారు. జెడ్పి సీఈవో ఎంపీడీవో జయశీలలు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి విద్యార్థి క్రీడాకారుడుగా ఎదిగి జాతీయస్థాయిలో ఉన్నత స్థాయికి ఎదగాలని క్రీడలలో పాల్గొనడం వల్ల స్నేహభావం పెరుగుతుందని అన్నారు. ఇతర ప్రాంతాల నుండి వస్తున్నటువంటి క్రీడాకారులు పరిచయాలు ఏర్పరచుకోవడం తో మెలకువలను నెమరు వేసుకోవడం జరుగుతుందని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులను వెలికి తీసేందుకే సీఎం కప్ క్రీడ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ వారి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయశీల, పంచాయతీ అధికారి శ్రీధర్,మండల విద్యాధికారి శ్రావణ్ ,ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కూస రవీందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, మాజీ ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ ముదుగంటి సురేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి బోలుమాల శంకర్, ఏఎంసీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, నాగుల వంశీ గౌడ్,కొడగాని వెంకటేష్, కార్యదర్శి శేఖర్ ,ఆయ గ్రామాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం

### హాజరైన పీర్జాది గూడ మాజీ మేయర్ వెంకట్ రెడ్డి



**వేండిపల్లి, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆదేశాల మేరకు పీర్జాది గూడలో గల తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం చేసి పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూవిద్యావంతులతో, మేధావులతో, కవులతో, కళాకారులతో మాజీ సీఎం కేసీఆర్ చర్చలు జరిపి తెలంగాణ చరిత్రను తెలుసుకొని భావితరాలకు దేవతల కనిపించేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలోని ఇంకో తల్లిని తీసుకురావడం సిగ్గుచేటని అన్నారు.కాంగ్రెస్ రాక్షస పాలనను అంతం చేయడానికి ప్రజలు త్వరలో తిరగబడతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలోని నరేందర్ రెడ్డి, బిక్కు మామ నాగిరెడ్డి ఎనిమిదవ డివిజన్ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఈ నెల 15 వ తేదీలోగా సీఎంఆర్ ఇవ్వాలి

### రైస్ మిల్లర్లతో సమావేశంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** ఈ నెల15 వ తేదీలోగా పెండింగ్ సీఎంఆర్ ఇవ్వాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఖరీఫ్, రబీ 2023-2024 సీజన్ సీఎంఆర్ ఇవ్వడం, ఖరీఫ్ 2024-2025 సీజన్ ధాన్యానికి సంబంధించి బ్యాంక్ గ్యారంటీ అందజేయడంపై జిల్లాలోని బాయిల్డ్, రా రైస్ మిల్లర్లతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని కొందరు బాయిల్డ్, రా రైస్ మిల్లర్ల నుంచి గత ఖరీఫ్, రబీ 2023-2024 సీజన్ సీఎంఆర్ ఇంకా పెండింగ్ ఉందని తెలిపారు. ఆయా రైస్ మిల్లర్లు ఈ నెల 15 వ తేదీలోగా ఇవ్వాలని స్పష్టం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గడువు పెంచమని తెలిపారు. ఖరీఫ్ 2024-2025 సీజన్ ధాన్యాన్ని తమ మిల్లుల్లో దించుకున్న యజమానులు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా బ్యాంక్ గ్యారంటీ ఇవ్వాలని ఆదేశించారు. ఏ ఏ రైస్ మిల్ యజమాని ఎంత ఇవ్వాలో అధికారులు తెలిపారు. ఈసమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ రజిత, బాయిల్డ్, రా రైస్ మిల్లర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొన్నంను కలిసిన కురుమ జేఏసీ



**హైదరాబాద్, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఎగ్గే మల్లేశం, కురుమ సంఘ సభ్యులతో మర్యాద పూర్వకంగా కలవడం జరిగినది. కొకా పేటలో దొడ్డి కొమురయ్య కురుమ ఆత్మ గౌరవ భవన ప్రారంభనికి సంభందించిన ఏర్పాట్లను ప్రభుత్వ అధికారులతో కలిసి పరిశీలించడం జరిగినదని గ్రేటర్ హైదరాబాద్ కురుమ యువత అధ్యక్షులు రావుల సుధాకర్ వెల్లడించారు.

# అవినీతి అంతం కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ పంతం



**కరీంనగర్, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** 21వ అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ కార్యాలయంలో ఫౌండర్ ప్రెసిడెంట్ మంచికట్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో సమావేశమైన కేంద్ర, రాష్ట్ర కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో అవినీతికి వ్యతిరేకంగా ప్రజలకు అవగాహన కల్పించడానికి ఫౌండర్ ప్రెసిడెంట్, కేంద్ర రాష్ట్ర కమిటీ సభ్యులు సమావేశాన్ని నిర్వహించి అవినీతికి వ్యతిరేకంగా సంస్థ ద్వారా చేపట్టవలసిన కార్యక్రమాలను సంస్థ సభ్యులకు అలాగే అవినీతి వ్యతిరేకంగా పోరాడుతున్న కార్యకర్తలు వాలంటీర్ సభ్యులకు సందేశాన్ని ఇవ్వడం జరిగింది. అవినీతి వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో సంస్థ సభ్యులచే అన్ని ప్రభుత్వ కార్యాలయంలో అవినీతి నిరోధక శాఖ బోర్డులను, టోల్ ఫ్రీ నెంబర్లను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు వినతి పత్రాలను సమర్పించడం జరిగింది. అవినీతి అంతం సిసిఆర్ పంతం అనే నానుడితో మొదలైనటువంటి సంస్థ కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ లో భారత పౌరులు ఎవరైనా కూడా సభ్యత్వాన్ని పొందవచ్చునని అవినీతి వ్యతిరేకంగా సాగుతున్నటువంటి ఈ ఉద్యమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై ఈ ఉద్యమానికి సహకరించగలరని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రజా ప్రయోజనార్థం సామాన్య ప్రజలకు సమాజంలో జరుగుతున్నటువంటి అవినీతికి సంబంధించినటువంటి సలహాలు, సూచనలు అధికారుల సహాయం కోసం ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఉన్నటువంటి మా సంస్థ హెల్ప్ డెస్క్ లను సంప్రదించి సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు సంస్థ సభ్యుల సహాయ సహకారాలను ఎల్లవేళలా పొందవచ్చునని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ సభ్యులు అశోక్ కాకర్ల, చరణ్ కాంత్ భూక్యా, చంద్రకాంత్ భూక్యా, అభిరామ్, నరేష్ కుమార్ కొమ్ము, మల్లేశ్వరరావు కొట్టు, జన్ని లక్ష్మణరావు, సభ్యులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ అందజేత



**పెబ్బేరు, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** పెబ్బేరు పట్టణానికి చెందిన మల్లేష్ అనే వ్యక్తి తన మొబైల్ ఎక్కడో పడేసుకున్నాడు.అనంతరం దగ్గరలోని పెబ్బేరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా ఫోనును గుర్తించి ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి మంగళవారం రోజున బాధితునికి అప్పగించారు. ఇందుకు గాను బాధితుడు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపాడు.

## ఈఎస్ఐ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఆర్డిఓ



**తూప్రాన్, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని ఈఎస్ఐ ఆసుపత్రిలో తూప్రాన్ ఆర్ డి ఓ జయచంద్రారెడ్డి తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఈఎస్ఐ కార్డు ద్వారా వస్తున్న రోగులకు సరైన క్రమంలో వైద్యం అందిస్తున్నారా, కావలసిన మందులను ఇస్తున్నారా, అని సంబంధిత డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండ అందుబాటులో వున్న మందులను తనిఖీలతో పాటు రికార్డులను పరిశీలించారు. వైద్యం కోసం వస్తున్న రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని వైద్యులు రోగులకు కావలసిన వైద్యాన్ని అందించి మందులను ఇవ్వాలని సూచించారు.

## అయ్యప్ప దేవాలయంలో... అక్రమ వసూళ్లపై విచారణ

- స్వాముల ఫిర్యాదుపై స్పందించిన దేవాదాయ శాఖ
- గురువాయురప్ప శ్రీ కృష్ణ మందిరాన్ని సందర్శించిన ఎండోమెంట్ అధికారులు



**అంబర్‌పేట్, డిసెంబర్ 10(నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ గురువాయురప్ప శ్రీ కృష్ణ మందిరాన్ని రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ హైదరాబాద్ డివిజన్-1 ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ మంగళవారం ఉదయం సందర్శించారు.గురువాయురప్ప శ్రీ కృష్ణ మందిరంలో జరుగుతున్న అవకతవకలపై అయ్యప్ప స్వాములు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ అదనపు కమిషనర్ జ్యోతికి ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. అదనపు కమిషనర్ ఆదేశానుసారం ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ స్వయంగా దేవాలయానికి వచ్చి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములు దేవాలయంలో నెల కొన్న సమస్యలను, పూజల పేరిట దేవాలయ కమిటీ చేస్తున్న డబ్బుల వసూళ్లకు సంబంధించిన విషయాలను ఇన్స్పెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ప్రధానంగా దేవాలయంలో పడిపూజ, దీపారాధన, మాల ధారణ, మాల విసర్జన, ఇరుముడిలకు సంబంధించి కమిటీ వారు భారీగా డబ్బులు వసూలు చేస్తున్నారని స్వాములు ఇన్స్పెక్టర్ కు వివరించారు. అలాగే స్వాములు ఉండడానికి ఇక్కడ ఎలాంటి వసతులు కల్పించలేదని, కనీసం నీడ కోసం తాత్కాలిక షెడ్డును ఏర్పాటు చేయలేదని, దేవాలయంలో టాయిలెట్స్ ఉన్న వాటికి తాళం వేస్తున్నారని ఇన్ స్పెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ దేవాలయం ఎండోమెంట్ పరిధిలోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని అయ్యప్ప స్వాములు విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ దేవాలయ కమిటీ ప్రతినిధి వైద్యనాథన్‌ను కలిసి అయ్యప్ప స్వాములు ఇచ్చిన ఫిర్యాదు పై ఆయనతో చర్చించారు. గురువాయురప్ప శ్రీ కృష్ణ మందిరం పరిస్థితిలపై అదనపు కమిషనర్ కు నివేదిక ఇస్తానని ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. దీనిపై అదనపు కమిషనర్ నిర్ణయం తీసుకుంటారని చెప్పారు.

## బతుకమ్మ కుంటలో ఆక్రమణల తొలగింపు

- ఫెన్సింగ్ ఏర్పాటు చేసిన జిహెచ్ఎంసి
- ఫెన్సింగ్ తొలగిస్తే చర్యలు తప్పవు

**అంబర్‌పేట్, డిసెంబర్ 10(నిఘా న్యూస్):** అంబర్ పేట బతుకమ్మ కుంట వద్ద రోడ్డుపై ఉన్న ఆక్రమణలను తొలగించిన జిహెచ్ఎంసి సర్కిల్-16 అధికారులు అక్కడ ఫెన్సింగ్ ఏర్పాటు పనులను చేపట్టారు. గత కొన్ని ఏళ్లుగా ఇక్కడ ఒకవైపు రోడ్డుపై ఆక్రమంగా దుకాణాలు వెలిశాయి. ఇటీవల ఈ దుకాణాలను తొలగించిన జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులు భవిష్యత్తులో ఇక్కడ దుకాణాలను ఏర్పాటు చేయకుండా ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. ఏఈ మనిషా ఆధ్వర్యంలో ఈ పనులు జరుగుతున్నాయి. అయితే బతుకమ్మ కుంట వద్ద దుకాణాలు ఏర్పాటు చేసిన చిరు వ్యాపారులు పనులను అడ్డుకుంటున్నారు. మంగళవారం ఉదయం ఇక్కడ బ్యానర్‌ను ఏర్పాటు చేయడానికి వచ్చిన జిహెచ్ఎంసి సిబ్బందితో వారు వాగ్వివాదానికి దిగారు.ఇక్కడ తాము గత కొన్ని ఏండ్లుగా వ్యాపారం చేస్తున్నామని, ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తే తాము ఉపాధి కోల్పోతామని చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఫెన్సింగ్‌ను తొలగించిన, ఆక్రమంగా ఫెన్సింగ్ లోనికి ప్రవేశించిన చర్యలు తీసుకుంటామని జిహెచ్ఎంసి అధికారులు హెచ్చరించారు.



### దినదినాభివృద్ధి చెందుతున్న

# అక్రమ నిర్మాణాలు



- జవహర్ నగర్‌లో ఇష్టారాజ్యంగా అక్రమ బహుళ అంతస్తులు
- అటువైపు కన్నెత్తి చూడని అధికారులు
- అక్రమ నిర్మాణాలపై కలెక్టర్కు నివేదిక పంపించామన్న కమిషనర్

**జవహర్‌నగర్, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో అక్రమనిర్మాణాలపట్ల తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసినటువంటి రంగనాథ్ ఆధ్వర్యంలో అక్రమ నిర్మాణాల పట్ల హైడ్రా కొరడా ఝులిపిస్తుంటే జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మాత్రంఅందుకు విరుద్ధంగా పదుల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి కూడాచూడటంలేదని. పట్టణాన్ని ప్రణాళిక బద్ధంగా ఉండేలా చూడాల్సిన టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ జవహర్ నగర్ కమిషనర్ అనధికార నిర్మాణాల ఎలాంటి అనుమతి తీసుకోకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే ఏదైనా భవనం పూర్తిచేసిన కొన్నా గాని కమిషనర్ గాని లేదా అతనిచే అధికారం ఇవ్వబడిన ప్రాధికార సంస్థ గాని అక్రమంగా నిర్మించినటువంటి కట్టడాలను కూల్చి వేయచ్చని ఆ కూల్చివేతకు జరిగిన వ్యయాన్ని కూడా ఆ ఇంటి యజమాని దగ్గరనే వసూలు చేయవచ్చని తెలంగాణ పురపాలికచట్టం 2019.11వ చట్టం, చెబుతున్నప్పటికీ, అక్రమ నిర్మాణదారులపై అట్టి చర్యలు గాని, కూల్చడం పోవడం వెనక ఉన్న ఆంతర్యం ఏమిటని ప్రజా సంఘాల సామాజికవేత్తలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా సామాన్య పౌరులు అక్రమ నిర్మాణాల పట్ల ఫిర్యాదు తీసుకువచ్చిన లేదా తమ దృష్టికి వచ్చిన వారం రోజుల్లోపు అట్టి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సి వుండగా ఎందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని జవహర్ నగర్ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్య ధోరణి వాళ్ళ జవహర్ నగర్ లో బహుళ అంతస్తులు విచ్చలవిడిగా వెలుస్తున్నాయని ఇలాఎవరికివారు ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణాలుబహుళ అంతస్తులు చేపడుతూ పోతే, జవహర్ నగర్‌కు వివరణత్మకమైనటువంటి టౌన్ ప్లానింగ్ పథకం లేదా స్థానిక ప్రాంత ప్రణాళిక లేకుండా పోతుందని ఇక్కడ నివసించే జవహర్ నగర్ ప్రజల బావి భారత పౌరుల భవిష్యత్తుఅగమ్య గోచరంగా మారుతుందని జవహర్ నగర్ స్థానికులు ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనాఉన్నతాధికారులు స్పందించివెంటనే ఇష్టారాజంగా, నిర్మిస్తున్నటు వంటి అక్రమ నిర్మాణాపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.


### జవహర్ నగర్ కమిషనర్ వివరణ..

జవహార్,నగర్,మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అక్రమ నిర్మాణాల ప్రవీణ్ కుమార్ రెడ్డి అక్రమ నిర్మాణాల గురించి మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలను ఇప్పటికే గుర్తించామని, ఇంకా కూడా గుర్తించాల్సి ఉంటుందని అక్రమ నిర్మాణాలు ఎక్కడ,ఎక్కడ జరుగుతున్నాయో సామాన్య పౌరులు గాని పలు డివిజన్ల పరిధిలో అక్రమ నిర్మాణాలను దృష్టికి తీసుకు వస్తేతప్ప నిసరిగా అలాంటి అక్రమ నిర్మాణాలపై. ఎంత పెద్దవారున్న చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతేకాకుండాఇప్పటికే కొంతమందికి నోటిసులు అందజేశామని, ప్రతిరోజు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు అక్రమ నిర్మాణాలపట్ల ఆరాతీస్తున్నామని వివరించారు. ఈ అక్రమ నిర్మాణాల జాబితాఇప్పటికే కలెక్టర్ ఆధ్వర్యంలో ఉండే (డిటిఎఫ్) ఎన్ఫోర్స్మెంట్ పంపిస్తున్నామని పేర్కొన్నారు. అక్రమ నిర్మాణాలను ఎట్టిపరిస్థితిలో ఉపేక్షించబోమని తగు చర్యలు తీసుకుంటామని అన్నారు.

### తిరుపతి కేంద్రంగా...

## బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయండి

**కేంద్రానికి ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి వినతి**



**తిరుపతి, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** తిరుపతి కేంద్రంగా బాలాజీ రైల్వే డివిజన్‌ను ఏర్పాటు చేయాలని ఎంపీ డాక్టర్ మద్దిల గురుమూర్తి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ శీతాకాలం సమావేశాల్లో భాగంగా జీరో అవర్‌లో మంగళవారం తిరుపతి ఎంపీ ఈ అంశాన్ని లేవనెత్తారు. ప్రసిద్ధ ఆధ్యాత్మిక క్షేత్రమైన తిరుపతి, తిరుమల విశిష్టతలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఆయన తీసుకెళ్లారు. ప్రతి రోజూ దేశ, విదేశాల నలుమూలల నుంచి లక్షల సంఖ్యలో తిరుపతికి రైలు మార్గం ద్వారా వస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అలాగే పారిశ్రామికంగా తిరుపతి జిల్లా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కారణంగా ఈ రైల్వే డివిజన్ ఏర్పాటు ఎంతో ఆవశ్యకమని ఆయన అన్నారు. రైల్వే డివిజన్ ఏర్పాటుతో తిరుపతి ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందు తుందన్నారు. ప్రస్తుతం తిరుపతి రీజియన్‌లో రైల్వే కార్యకలాపాల నిర్వహణ వివిధ రైల్వే డివిజన్ల మధ్య విభజనకు గురైనట్టు ఆయన చెప్పారు. అందువల్ల పరిపాలన సౌలభ్యంగా లేదని ఆయన పేర్కొన్నారు. దీంతో వివిధ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో ఆలస్యమవుతోందన్నారు. ప్రముఖ పారిశ్రామికవాడల ద్వారా ఉత్పత్తి అయ్యే సరుకు రవాణాకు సంబంధించి కూడా సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. వీటి అన్నింటిని పరిగణలోకి తీసుకుని బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేసేందుకు చొరవ చూపాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన అభ్యర్థించారు.

## రెవెన్యూ దర్శకత్వంలో రహదారి కబ్జా






- ఒకప్పుడు అక్రమమైన అప్పటి ఎమ్మార్వో కూల్చి వేశారు
- మాస్టర్ ప్లాన్ లో రహదారి గా గుర్తింపు
- అయినా మామూళ్ల మత్తు వీడని రెవెన్యూ అధికారులు

**కీసర, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** కీసరలో కబ్జారాయుళ్లు పేట్రేగి పోతున్నారు. ఖాళీ స్థలం కనిపిస్తే చాలు అది రోడ్డు అయినా పర్వాలేదు యదేచ్ఛగా కబ్జా చేయడమే కబ్జారాయుళ్ళ నిర్వాకం. ఇక వివరాల్లోకి వెళ్తే దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని కీసర గ్రామ పరిధిలో సర్వేనెంబర్ 297,298 మధ్యలో ఉన్న 200 ఫీట్ల రోడ్డును అడ్డంగా కబ్జా చేసి ప్లాట్‌గా మార్చి అమాయక ప్రజలకు అంటగట్టి సొమ్ము చేసుకుంటున్నారని మాజీ ఎంపీపీ సత్తిరెడ్డి ఆరోపించారు. ఈ సర్వే నంబర్ లో 200ఫీట్ల రోడ్డు అని విలేజ్, హెచ్ఎండిఏ మాస్టర్ మ్యాప్ ప్లాన్ లో స్పష్టంగా కనిపిస్తున్నా,కొంత మంది కేటుగాళ్లు దొంగ డాక్యుమెంట్లు సృష్టించి మరీ కబ్జాకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ స్థలంలో తాజాగా రోడ్డుకు అడ్డంగా గోడ నిర్మాణం చేపట్టారని అన్నారు. ఈ విషయం పై ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేశామని,అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని అనుమానాలు వ్యక్తం చేశారు. గతంలో (2018)లో ఫిర్యాదు చేయడం జరిగిందని,అప్పటి ఎమ్మార్వో సర్వేయర్ వచ్చి సర్వే చేసి గోడను కూలగొట్టడం జరిగిందని, అయినా మళ్ళీ గోడను కట్టారని అన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు,కీసర ఎమ్మార్వో స్థలాన్ని పరిశీలించి తగు చర్యలు చేపట్టవలసిందిగా కోరారు.

## రాజన్న ఆలయంలో గీతా జయంతి ఉత్సవాలు



**వేములవాడ, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మూడు రోజులపాటు గీతా జయంతి ఉత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఉదయం అద్దాల మండపంలో స్వస్తి పుణ్యహావాచనంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.మూడు రోజులపాటు ప్రతిరోజు శ్రీ స్వామివారికి మాహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలను అర్చకులు వేదమంత్రాలతో నిర్వహిస్తారు. నాగిరెడ్డి మండపంలో సంస్కృత పాఠశాల విద్యార్థిని విద్యార్థులచే భగవద్గీత పఠనం, ఈ సందర్భంగా మూడు రోజులు స్వామివారికి భక్తుల అభిషేకాలు ఉదయం 8 నుండి చేయబడును అని ఆలయ అధికారులు తెలిపారు.

## జార?ండ్ తరహాలో ఉద్యమకారులను గుర్తించాలి

**టియు జేఏసీ రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్**



**వలిగొండ, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విరోచితమైన పోరాటాలు చేసి రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులను ఝార?ండ్ తరహాలో గుర్తించి గౌరవించాలని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చి పది సంవత్సరాలు దాటినప్పటికీ నేటికీ ఉద్యమకాలను గుర్తించకపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకాలను గుర్తిస్తామని చెప్పి మ్యానిఫెస్టో లోపెట్టడం సంతోషమన్నారు కానీ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను 25వేల రూపాయల పెన్షన్ 250 గజాలు ఇంటి స్థలంతో పాటు మిగతా రాయితీలు కల్పించి హామీల నెరవేర్చాలన్నారు.

## కుంట్లూరు పెద్ద చెరువును పరిశీలించిన హైడ్రా



**అబ్దుల్లాపూర్‌మెట్, డిసెంబర్ 10(నిఘా న్యూస్):** పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి కుంట్లూరు గ్రామంలోని పెద్ద చెరువును మంగళవారం హైడ్రా అధికారులు పరిశీలించారు. పెద్ద చెరువును కబ్జా చేసి రోడ్డు వేస్తున్నారని గ్రామస్తులు కళ్లెం వెంకట్ రెడ్డి ఇచ్చిన పిర్యాదుతో హైడ్రా అధికారులు ఇరిగేషన్ ,రెవెన్యూ అధికారులు సర్వేయర్ లతో కలిసి చెరువును పరిశీలించి సర్వే చేస్తున్నారు. మున్సిపాలిటీ ప్రజలు కడుతున్న పన్నుతో వ్యవసాయ భూములకు రోడ్డు వేస్తున్నారని దీనికి పాలకవర్గం మున్సిపల్ అధికారులు తీర్మానం చేసి ఆమోదం కూడా తెలిపారని కళ్లెం వెంకటరెడ్డి అన్నారు. చెరువులు, కుంటలు కాపాడాల్సిన మున్సిపల్ అధికారులే వాటిని బక్షిస్తున్నారని పై అధికారులు స్పందించి వెంటనే మున్సిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని సిపిఐ నేతలు అందోజు రవీంద్ర చారి ముత్యాల యాదిరడ్డి అన్నారు. గ్రామ సర్వేనెం. 185 లో పెద్ద చెరువు సుమారు 95 ఎకరాలలో విస్తరించి ఉందని హైడ్రాధికారులు చెరువును పూర్తిగా సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని వెంకట్ రెడ్డి కోరారు.


### ప్రజా అవసరాల కోసమే రోడ్డు

ప్రజా అవసరాల కోసమే రోడ్డు వేస్తున్నామని రైతుల భూమితో పాటు కాలనీలకు వెళ్ళే ప్రజలు ఈ రోడ్డును ఉపయోగిస్తారని చామా విజయ శేఖర్ రెడ్డి అన్నారు. ఈ రోడ్డు ఇపుడు వేస్తున్నది కాదని గతంలో వ్యవసాయ భూములకు వెళ్లడానికి రైతులు, కాలని ప్రజలు ఈ దారినే ఉపయోగించేవారని అదే రొడ్డును పునరుద్ధరణ చేస్తున్నామని స్థానిక రైతులు ఛామ కృష్ణారెడ్డి , విజయశేఖర్ రెడ్డి తెలిపారు. పెద్ద చెరువును సర్వే చేయమని గతంలో మేము కూడా అధికారుల దృష్టికి తీసుకెళ్ళామని చెరువును సర్వే చేస్తే మాకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు.

# లేని రోగాలను అంటగడుతున్న ల్యాబ్‌లు

**అర్హత లేని ల్యాబ్ లతో తప్పుడు ఫలితాలు**

**తాండూరు, డిసెంబర్ 10 (నిఘా న్యూస్):** ల్యాబ్‌లో నిర్వహించే రక్త, మూత్ర పరీక్షల ఫలితాలను బట్టే జ్వర లక్షణాలు ఉన్న ప్రజలకు డాక్టర్లు వైద్య సేవలు అందిస్తారు. అయితే తాండూరు పట్టణ కేంద్రంలో పదుల సంఖ్యలో ల్యాబ్ డయాగ్నస్టిక్ కేంద్రాలు కొనసాగిస్తున్నారు. కొన్ని ల్యాబ్ కేంద్రాలు డాక్టర్ల అనుసంధానంతో కొనసాగుతుండగా, కొన్ని ల్యాబ్ కేంద్రాలు సంబంధిత డాక్టర్ల పర్యవేక్షణ లేకుండానే స్వతహాగా ల్యాబ్ కేంద్రాలు నిర్వహిస్తున్నారు. అయితే సంబంధిత డాక్టర్ల పర్యవేక్షణ లేకుండానే రక్త పరీక్షలు చేయడంతో జ్వర లక్షణాలతో ఉన్న ప్రజలకు లేనిపోని అనారోగ్య సమస్యలు ఉన్నట్లు ఫలితాలు ఇస్తున్నారని స్వయంగా డాక్టర్లు, వైద్యనిపుణులే తెలపడం గమనార్హం. తప్పుడు ఫలితాలతో ప్రజలకు ప్రాణాపాయస్థితి ఏర్పడుతుందని స్పష్టం చేశారు. తాండూరు నియోజకవర్గంలోని కొంతమంది బాధితుల పేర్లు సైతం ఉదాహరణతో తెలుపుతున్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలలో భాగంగా సేకరించిన రక్తన మునాలను సంబంధిత డాక్టర్ల పర్యవేక్షణలో మైక్రోస్కోప్ (సూక్ష్మ దర్శిని) క్రింద గాజు ముక్కల పైన రక్తపు చుక్కలను వేసి పొర (స్మియర్) తయారుచేసి, తదితర రంగులు అద్ది పరిశీలించడం జరుగుతుందని, ఈ పద్ధతి ద్వారా నాణ్యత ప్రమాణాలతో ఫలితాలు ఇవ్వడం జరుగుతుందని పలువురు డాక్టర్లు తెలుపుతున్నారు. దీని ద్వారా ఎర్ర రక్త కణాలు, తెల్ల రక్త కణాలు ప్లేట్ లెట్స్ (ఫలకికల) సంఖ్యను నిర్ధారించడం జరుగుతుందన్నారు. మలేరియా, ఫైలేరియా, (బోదకాలు) పరన్నజీవులను నిర్ధారించడం, ఎలర్జీ, హిమోగ్లోబిన్ శాతం, తదితర వ్యాధుల నిర్ధారణలో సూక్ష్మ దర్శిని పాత్ర కీలకం వహిస్తుందని పలువురు డాక్టర్లు పేర్కొంటున్నారు. అర్హత లేని ల్యాబ్ లలో రక్తనమనాలను సేకరించి పైన సూచించిన పద్ధతిన రక్తనమునాల పరీక్షలు చేయకుండానే, ఇతరత్రా వ్యాధి నిర్ధారణ పరికరాలతో రక్త నమూనాల ఫలితాలను సృష్టించి, తప్పుడు ఫలితాలను ప్రజలకు అందిస్తున్నారని. దీంతో డాక్టర్లు తప్పుడు ఫలితాలను బట్టి వైద్య సేవలు అందించే పరిస్థితి దాపురిస్తుందని, డాక్టర్లు ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు. కావున ప్రజలు జ్వర లక్షణాలతో ఉన్నప్పుడు అర్హులైన డాక్టర్లను సంప్రదించి డాక్టర్ల సూచనల ప్రకారమే నాణ్యత ప్రమాణాలతో కూడిన ఫలితాలను ఇచ్చే ల్యాబ్ డయాగ్నస్టిక్ కేంద్రాల వారికి రక్తనమునాలను ఇవ్వాలని డాక్టర్లు కోరుతున్నారు. జిల్లా వైద్యాధికారుల సూచించిన విధంగా నాణ్యత ప్రమాణాలతో కూడిన వ్యాధి నిర్ధారణ పరికరాలు ల్యాబ్‌లో ఉన్నాయా లేవా అని ప్రజలు గమనించాలని తెలుపుతున్నారు. ప్రజలు జ్వర లక్షణాలతో ఉన్నప్పుడు అర్హులైన డాక్టర్లను సంప్రదించి, వారి సూచనల ప్రకారమే సంబంధిత డాక్టర్లు ఉన్న ల్యాబ్ డయాగ్నస్టిక్ కేంద్రాలలో రక్తనమునాలను ఇవ్వాలని సూచించారు. అర్హత లేని ల్యాబ్ కేంద్రాలలో ప్రజలు రక్త నమూనాలను ఇవ్వకూడదని పలువురు డాక్టర్లు పునరుద్ఘాటించారు.



Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com